ఈరోజు
# తెలంగాణ
ప్రజల ఆయుధం..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : టి రామకృష్ణ | సంపుటి : 01 | సంచిక : 127 శుక్రవారం 30-5-2025

విలేకరులు కావలెను

ఈరోజు తెలంగాణ పేపర్లో పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669

## మావోయిస్టు నేత హిడ్మా అరెస్ట్



మావోయిస్టు అగ్రనేత హిడ్మా పేరుతో ఉన్న మ రో మావోయిస్టు నేత హిడ్మాను భద్రతా బలగాలు అరెస్టు చేశాయి. ఆయ న ఒరి స్సా లోని కోరాపుట్లో ఉండగా అరెస్టు చేశారు. అరెస్టయిన హిడ్మా నుంచి ఒక ఎకె-47 రైఫిల్, 35 రౌండ్ల బుల్లెట్లు, 117 డిటోనేటర్లు, గన్పౌడర్, రేడియో, క త్తిని స్వాధీనం చేసుకున్నట్లు ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలో జ రిగిన ఒక ప్రత్యే క ఆపరేషన్లో హార్డ్కోర్ మావోయిస్ట్ హిడ్మా అలియాస్ మో హన్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని జిల్లా ఎస్పీ రోహిత్వర్మ వె ల్లడించారు. బైపారీ గుడా పోలీస్స్టేషన్ పరిధిలోని పెటగుడా గ్రామం సమీపంలోని దట్టమైన అ డవిలో హిడ్మాను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. పెటగుడా సమీపంలోని అ డవిలో సి పిఐ(మావోయిస్ట్) క్యాడర్ల కదలికల గురించి ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం ఆధారంగా, కోరాపుట్ జిల్లా పోలీసులు, జిల్లా స్వచ్ఛంద బలగం (డివి ఎఫ్) సంయుక్తంగా ఒక ప్రత్యేక ఆపరేషన్ ను ప్రారంభించాయి.ఈ ఆ పరేష న్లో డివిఎఫ్ బృందం ఒక కొండపై మావో యిస్టుల బృందం క్యాంప్లో ఉన్నట్లు

మిగతా 2లో

## ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



కోలకతా -భారత్లో ఉగ్రవాదం వ్యాప్తికి సహకరించే వారికి 'ఆపరేషన్ సిందూర్' తగిన సమాధానం అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఉగ్రవాదంపై పోరాడేందుకు దేశం మొత్తం ఏకమైందని పేర్కొన్నారు. సిక్కిం రాష్ట్రంలో పలు అభివృద్ధికారక ప్రాజెక్టులకు నేడు ప్రధాని పశ్చిమ బెంగాల్ నుంచి వర్చువల్గా శంకుస్థాపన చేశారు. నమ్చీ జిల్లాలో రూ.750 కోట్లతో నిర్మించనున్న 500 పడకల జిల్లా ఆసుపత్రి, సాంగాచోలింగ్లోని ప్యాసెంజర్ రోప్వే, గాంగ్టాక్ జిల్లాలోని అటల్ అమృత్ ఉద్యానవనంలో మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్పేయి విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన సిక్కిం రాష్ట్ర హోదా పొంది 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని వర్చువల్గా ప్రసంగిస్తూ,. హిమాలయ రాష్ట్రమైన సిక్కిం దేశానికి గర్వకారణమన్నారు. ఇక్కడి ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విశ్వసిస్తారని పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాలే కేంద్రంగా ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని ఈ

మిగతా 2లో

# మోదీ చెల్లని రూపాయి



- ట్రంప్ బెదిరింపులకు మోదీ తలొగ్గారన్న రేవంత్ రెడ్డి
- పాక్తో యుద్ధం మధ్యలోనే ఎందుకు ఆపారంటూ నిలదీత
- ఇందిరమ్మ ధైర్యం మోదీలో లేదని విమర్శలు
- దేశ ఆత్మగౌరవాన్ని ట్రంప్ కాళ్ల దగ్గర పెట్టారంటూ ఆగ్రహం

ట్రంప్ బెదిరించినప్పుడు అఖిల పక్షాన్ని ఎందుకు పిలిచి మాట్లాడలేదని అడిగారు. యుద్ధ విరమణతో 140 కోట్ల ప్రజల ఆత్మగౌరవాన్ని ట్రంప్ కాళ్ల ముందు తాకట్టు పెట్టారని మండిపడ్డారు. 'పివొకెని లాక్కోమన్నాం.. బలూచిస్థాన్ను విడగొట్టమన్నాం'.. కానీ పాక్ నుంచి బలూచిస్థాన్ను విడగొట్టే ధైర్యం లేదా అని ప్రశ్నించారు.వేల కోట్ల కాంట్రాక్టులు కావాల్సిన వాళ్లకు ఇచ్చుకున్నారని సిఎం ( అన్నారు. యుద్ధంలో పాకిస్థాన్ ఎన్ని రఫేల్ విమానాలను కూల్చిందో లెక్క చెప్పాలని పేర్కొన్నారు. అసలు రఫేల్ విమానాలు ఎందుకు నేలకూలాయో చెప్పాలన్నారు. సైనికుల ఆత్మస్థైర్యాన్ని బిజెపి ప్రభుత్వం దెబ్బతీసిందని.. సైనికులకు అండగా నిలిచేందుకే జైహింద్ ర్యాలీ అని తెలిపారు. సొంత ఇళ్లు కూడా లేని నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. మోదీ (%వీశీఎఱ%) కాలం చెల్లిన రూపాయి.. రద్దయిన వెయ్యి నోటు అని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి అవసరమన్నారు. రాహుల్ ప్రధానిగా ఉండి ఉంటే పాక్ను రెండు ముక్కలు చేసేవారని.. పివొకెను లాక్కునేవారని అన్నారు. మనమందరం కలిసి రాహుల్గాంధీని ప్రధాని చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ భారత్ను యుద్ధంలో గెలిపించలేరని.. రాహుల్ ప్రధాని అయితేనే పాక్, చైనాను ఓడించగలమని పేర్కొన్నారు.పాకిస్థాన్కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రానికి సహకరించామని సీఎం రేవంత్రెడ్డి అన్నారు. యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని తెలిపారు. నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్ధాంతరంగా యుద్ధం ఎందుకు ఆపేశారని రేవంత్రెడ్డి ప్రశ్నించారుభారత్పై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పేట్రేగిపోతున్నారని ధ్వజమెత్తారు. ఉగ్రవాదులను తుదముట్టించే వరకూ సైన్యానికి అండగా ఉంటామని తెలిపారు.ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలో ఇవాళ(గురువారం) జై హింద్ యాత్ర నిర్వహించారు. బాచుపల్లి వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి కె జి ఆర్ కన్వెన్షన్ వరకూ జైహింద్ యాత్ర కొనసాగిందినిజాంపేట కొలన్ గోపాల్రెడ్డి కన్వెన్షన్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్రెడ్డి ప్రసంగించారు. యుద్ధం చేయాలనుకున్నప్పుడు అఖిలపక్షాన్ని పిలిచారని.. యుద్ధం ఆపేసినప్పుడు

మిగతా 2లో

హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వీరతిలకం దిద్ది పంపిస్తే.. ఆయన యుద్ధం మధ్యలోనే యుద్ధం ఆపేశారని సిఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరిస్తే.. మోదీ యుద్ధం ఆపేశారని ఆయన విమర్శించారు. యుద్ధం సమయంలో పాక్ సైన్యం 36 మందిని చంపితే కేంద్రం ఏం చేసిందని ప్రశ్నించారు. ట్రంప్ బెదిరించినప్పుడు అఖిల పక్షాన్ని ఎందుకు పిలిచి మాట్లాడలేదని అడిగారు. యుద్ధ విరమణతో 140 కోట్ల ప్రజల ఆత్మగౌరవాన్ని ట్రంప్ కాళ్ల ముందు తాకట్టు పెట్టారని మండిపడ్డారు. 'పివొకెని లాక్కోమన్నాం.. బలూచిస్థాన్ను విడగొట్టమన్నాం'.. కానీ పాక్ నుంచి బలూచిస్థాన్ను విడగొట్టే ధైర్యం లేదా అని ప్రశ్నించారు.



## ఇన్ని గొప్ప మనువాద సంస్కరణలు మా పేద విద్యార్థులకేనా?

### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్ : కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరోసారి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎస్సీ గురుకుల విద్యార్థుల పట్ల చూపిస్తున్న వివక్షపై ఆయన మండిపడ్డారు. విద్యార్థులే టాయిలెట్లు శుభ్రం చేసుకోవాలి.. వాళ్ల వంటలు వాళ్లే చేసుకోవాలన్న అలుగు వర్షిణి వ్యాఖ్యలను కూడా ఆర్ఎస్పీ తీవ్రంగా ఖండించారు.

రేవంత్ రెడ్డి గారు.. మీరే మంత్రిగా ఉన్న సాంఘీక సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఒక ఐఏఎస్ అధికారి డా. అలుగు వర్షిణి.. దళిత విద్యార్థులు సంపన్న వర్గాల నుండి రాలేదు కావున హాస్టల్స్లో వారి టాయిలెట్స్ వాళ్లే శు భ్రం చేసుకోవాలి, వాళ్ల వంటలు వాళ్ళే చేసుకోవాలి, ఇందులో తప్పేముంది అని బహిరంగంగా హుకుం ఇచ్చారు. దీన్ని ప్రశ్నించిన తల్లిదండ్రులను బయటకు గెంటేయండి అని చెబుతున్నారు. ఈ లాంటి 'మంచి' అలవాట్లు విద్యార్థులకు భవిష్యత్లో చాలా బాగా పనికొస్తాయని వారు గట్టిగా సమర్థించుకుంటున్నారు కూడా. పైగా దీన్ని రాజకీయం కూడా చేయొద్దు అని వారు హెచ్చరిస్తున్నారు.మీ ఆదేశాలు లేకుండా ఏ అధికారి కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకోరు. తరతరాలుగా మా టాయిలెట్లు మేం కడుక్కుంటూనే ఈ నిచ్చెనమెట్ల సమాజం టాయిలెట్లు కూడా మేమే కడుగుతున్నాం. అయినా ఇన్ని గొప్ప మనువాద సంస్కరణలు

మిగతా 2లో



## దాడి చేయాలని అనుకున్నాం భారత్ ముందుగా అటాక్ చేసింది

ఇస్లామాబాద్ - పాకిస్తాన్ ప్రధాని భారత్ తమపై బ్రహ్మోస్ క్షిపణులతో దాడులు చేసిందని ఒప్పుకున్నారు. మే 9-10 రాత్రి భారత్ రావల్పిండిలోని ఎయిర్బేస్తో సహా కీలక సైనిక స్థావరాలపై బ్రహ్మోస్ క్షిపణులతో దాడి చేసింది, తాము చర్య తీసుకునే సమయానికి ముందే దాడి జరిగిందని, పాకిస్తాన్ సైన్యం ఈ దాడుల్లో చిక్కుకుందని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంగీకరించారు.పాక్ మిత్ర దేశమైన అజర్ బైజాన్లో ప్రస్తుతం షహజాబ్ షరీఫ్ పర్యటిస్తున్నారు. అక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ

మిగతా 2లో

## పీఓకే ప్రజలు మనవాళ్లే, తిరిగి వస్తారు: రాజ్నాథ్ కీలక వ్యాఖ్యలు



2



2లో

## కెసిఆర్ ఒక్కడే నాయకుడు

- పార్టీని నడిపే సత్తా లేనివారు తనకు నీతులు చెబుతున్నారని ఘాటు వ్యాఖ్యలు
- తాను అడ్డుగా ఉన్నాననే కొందరు తనను దూరం పెట్టాలని చూస్తున్నారని ఆరోపణ
- కాంగ్రెస్ పార్టీతో 2013 తర్వాత తాను మాట్లాడలేదని కవిత స్పష్టీకరణ
- తాను కూడా కేసీఆర్ లాగే మొండిదాన్నని, ఎవరికీ భయపడనని వ్యాఖ్య

## మద్యం తాగిన తర్వాత మనిషి మృగంలా మారుతాడు



కూతురిపై తండ్రి అత్యాచారం కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కింది కోర్టులో దోషిగా తేలిన అతడికి శిక్ష ఖరారైంది. తనకు విధించిన శిక్షను రద్దు చేయాలని సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. మద్యం తాగిన తర్వాత మనిషి మృగంలా మారుతాడంటూ వ్యాఖ్యానించింది. ' ఒక ఏడేళ్ల చిన్నారికి అతడు ఇలాంటి పరిస్థితి కల్పించాడు. ఎవరూ కూడా తమ కుమార్తెలపై ఇలాంటి దారుణానికి పాల్పడరు. ఆ బాలికకు కన్న తండ్రిపై తప్పుడు సాక్షాలు చెప్పించాల్సిన అవసరం ఏమిటి ? ఆమె ఎంతో బాధను అనుభవించినట్లు అర్థమవుతోంది. మద్యం తాగిన తర్వాత మనిషి మృగంలా మారుతాడు. అతడికి బెయిల్ ఇవ్వకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి.దోషిగా తేలిన అతడికి శిక్ష నుంచి మినహాయింపు

మిగతా 2లో

# మోదీ కాలం చెల్లిన రూపాయి

అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తారని తెలిపారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపేశారా? అని నిలదీశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపానని ప్రకటించారని గుర్తు చేశారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. పీవోకేను స్వాధీనం చేసుకోవాలని మోదీతో తాము చెప్పామని అన్నారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌ను ఓడించామని సీఎం చెప్పుకొచ్చారు.మోదీకి వీరతిలకం దిద్ది పాకిస్థాన్‌పై యుద్ధం చేయాలని చెబితే.. ఎందుకు వెనకడుగు వేశారో బీజేపీ నేతలే చెప్పాలి. ట్రంప్ బెదిరించగానే మోదీ ఎందుకు తలొగ్గారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. మీ సొంత వ్యవహారం కాదు. భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు పెడతారా?. యుద్ధం అంటే ఉపన్యాసాలు చెప్పడం కాదు. దేశ ప్రజలకు ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి. మేం నిర్వహించిన ర్యాలీ ఎన్నికలు, ఓట్ల కోసం కాదు.. సైనికుల ఆత్మస్థైర్యం, ఆత్మగౌరవం నిలబెట్టడానికి. కాలం చెల్లిన రూపాయి ప్రధాని మోదీ. దేశానికి రాహుల్ గాంధీ నాయకత్వం అవసరం. బలూచిస్థాన్‌ను విడగొట్టి మరో దేశంగా చేయమన్నాం. ఇది చేతకాదు కానీ.. కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. యుద్ధంలో ఎన్ని రఫెల్ విమానాలు నేలకూలాయో లెక్క చెప్పండి. పాక్‌ను ఓడించాలంటే ఇందిరాగాంధీ మార్గంలో నడవాలని ప్రధాని మోదీకి సూచించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# కెసిఆర్ ఒక్కడే నాయకుడు

హైదరాబాద్, : మా నాన్నకు తాను లేఖ రాస్తే తప్పేంటి? అయినా మీకు నొప్పి ఏందిరాబయ్? అంటూ ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత సూటిగా ప్రశ్నించారు. ఇంటి ఆడబిడ్డపై ఎటు పడితే అటు మాట్లాడితే సరి కాదని మె హితవు పలికారు. హైదరాబాద్ లో నేడు ఆమె మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తనకు నీతులు చెబుతోన్న బీఆర్ఎస్ పార్టీ నేతలు.. తెలంగాణ ప్రయోజనాలపై దృష్టి పెట్టాలంటూ సూచించారు. కేసీఆర్ నీడలో పని చేస్తోన్న వారు.. తనపై ప్రతాపం చూపిస్తున్నారంటూ మండిపడ్డారు. ఇదే సందర్భంగా తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్‌పై పూర్తి విధేయతను ప్రకటించారు.పార్టీలోని కొందరు నేతల ప్రవర్తనపై కవిత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే కూడా నాయకులెవరూ స్పందించకపోతే ఎలా?" అని ఆమె ప్రశ్నించారు. పార్టీలో కొందరు కోవర్టులు ఉన్నారని, వారు తనకు నీతులు చెబుతున్నారని ఆరోపించారు. "నా మీద పడి ఏడిస్తే ఎలా?" అంటూ తన ఆవేదన వ్యక్తం చేశారు. తాను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను ఉద్దేశపూర్వకంగా లీక్ చేశారని, దాన్ని అరికట్టమని కోరితే, పెయిడ్ సోషల్ మీడియా ద్వారా తనపైనే విమర్శలు చేయిస్తున్నారని కవిత మండిపడ్డారు. "ఇంటి ఆడబిడ్డ గురించి ఎలా పడితే అలా మాట్లాడిస్తే అది మర్యాదేనా?" అని ఆమె నిలదీశారు.దమ్ముంటే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీపై మీ ప్రతాపం చూపించాలంటూ ఈ సందర్భంగా పార్టీ నేతలకు ఆమె సవాల్ విసిరారు. తాను అసలే మంచి దాన్ని కాదని.. తాను నోరు విప్పితే తట్టుకోలేరంటూ బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేయకుండా.. ట్వీట్టర్‌లో మెసేజ్‌లు పెడితే సరిపోతాయా? అంటూ సోదరుడు కేటీఆర్‌ను ఆమె సూటిగా ప్రశ్నించారు. తనను రేవంత్ రెడ్డి కోవర్ట్ అనటం కరెక్టేనా? అని ప్రశ్నించారు. పెయిడ్ ఆర్టిస్టులతో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు.

బీజేపీకి బీఆర్ఎస్‌ను అప్పగించే ప్రయత్నం జరుగుతుందని ఆమె అభిప్రాయమన్నారు. తనను కాంగ్రెస్ కోవర్ట్ అన్నారు. మరి బీఆర్ఎస్‌లో బీజేపీ కోవర్టులు ఉన్నారనుకోవాలా? అని సందేహం వ్యక్తం చేశారు. తాను జైలులో ఉన్నప్పుడే.. బీజేపీలో బీఆర్ఎస్‌ను కలపొద్దని కేసీఆర్‌ను కోరానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. తొందరపాటు నిర్ణయం వద్దని జైల్లో ఉన్నప్పుడు కేసీఆర్‌కు సూచించానన్నారు. ఆరు నెలలు కాదు.. సంవత్సరాలు అయినా జైల్లో ఉంటానని కేసీఆర్‌కు తాను స్పష్టం చేశానని కవిత ఈ సందర్భంగా వివరించారు.బీజేపీ నేతలకు చెందిన హాస్పిటల్స్ ప్రారంభోత్సవాలకు వెళ్ళింది ఎవరో అందరకీ తెలుసునంటూ పార్టీలోని అగ్రనేతలను ఆమె పరోక్షంగా విమర్శించారు. తన లేఖ లీక్ చేసిందెవరు తేల్చమంటే.. తనపై పడి ఏడుస్తున్నారంటూ మండిపడ్డారు. పదవులు కోరినట్లు తనపై పత్రికల్లో తప్పుడు వార్తలు రాయించారన్నారు. కేసీఆర్ లెక్క.. తాను చాలా తిక్కదానినని ఆమె పునరుద్ఘాటించారు. వెన్నుపోటు రాజకీయాలు తను రావని.. సూటిగా మాట్లాడుతానని కుండ బద్దలు కొట్టారు. సామాజిక తెలంగాణ సాధన కోసం తాను పోరాడుతానన్నారు. మా వాళ్ళు కొందరు.. సోషల్ మీడియాలో మహాభారతం క్యారెక్టర్లు వేస్తున్నారంటూ వ్యంగ్యంగా అన్నారు. వారు స్థాయికి మించి ఊహించుకుంటున్నారంటూ ఎద్దేవా చేశారు. వరంగల్ సభ తమ వలనే సక్సెస్ అయిందని కొందరు ఊహించుకుంటున్నారన్నారు. కేసీఆర్‌ను మోసేంత పెద్ద వాళ్ళు అయిపోయామని వారంతా భావిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జైలు వెళ్ళేటప్పుడు పార్టీకి, పదవికి రాజీనామా చేస్తానంటే కేసీఆర్ వద్దన్నారని గుర్తు చేశారు. కేసీఆర్ వద్దంటేనే తాను ఈ పదవిలో కొనసాగుతున్నానన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలే నిజామాబాద్ ఎంపీగా తనను ఓడించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సీఎంగా ఉండగా చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకున్నారన్నారు.ఏపీ సీఎం చంద్రబాబు ఏమి చేసినా.. కేంద్రం అడ్డుకోవటం లేదని ఒకింత అసహనాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఇప్పటికీ గోదావరి నదీ జలాలు పంపకం సరిగా జరగలేదన్నారు. ఏపీ చేపట్టనున్న బనకచర్ల ప్రాజక్టుతో తెలంగాణకు తీరని నష్టం జరుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కాళేశ్వరంపై ఏర్పాటు చేసిన కమిషన్ నోటీసులు ఇస్తే.. పార్టీ ఎందుకు కార్యాచరణ తీసుకులేదని పార్టీలోని అగ్రనేతలను ఆమె సూటిగా ప్రశ్నించారు. పెద్ద నేతలుగా ఊహించుకునే వారు ఎందుకు స్పందించ లేదని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీలో తాను చేరటానికి ప్రయత్నం చేశాననటం అబద్ధమన్నారు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ అని ఈ సందర్భంగా కవిత అభివర్ణించారు. తన పార్టీ బీఆర్ఎస్.. తన నాయకుడు కేసీఆర్ అంటూ కవిత స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌లో కేసీఆర్ మాత్రమే తన నాయకుడని ఆమె స్పష్టం చేశారు. కేసీఆర్ తప్ప.. ఇతర నేతల నాయకత్వంలో తాను పనిచేయనని కుండ బద్దలు కొట్టారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న వారిని గౌరవిస్తానని కవిత పేర్కొన్నారు.బీఆర్ఎస్‌లో అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పరోక్షంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాను కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నానన్న ప్రచారాన్ని ఖండించిన ఆమె, తాను చివరిసారిగా కాంగ్రెస్‌తో మాట్లాడింది 2013లోనేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసేందుకు 101 శాతం ప్రయత్నాలు జరుగుతున్నాయని సంచలన ఆరోపణలు చేశారు.

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చేయాల్సిన పని చేయకుండా, కేవలం ట్వీట్లకే పరిమితమైతే ఎలా అని కవిత కేటీఆర్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. పార్టీని నడిపించే సత్తా లేనివారు తనకు నీతులు చెబుతున్నారని ఆమె మండిపడ్డారు. తాను లేఖ ఎందుకు రాశానని అంటున్నారని, గతంలో వంద లేఖలు రాశానని, వాటిని కేసీఆర్ చదివాక ప్రతిసారీ చించివేసేవారని గుర్తు చేసుకున్నారు. ఈసారి తన లేఖ ఎందుకు బయటకు వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీలో ఒక నాయకుడికి నోటీసులు వస్తే లేని హడావుడి, మరో నాయకుడికి ఇస్తే ఎందుకని ఆమె నిలదీశారు. తనపై మద్యం కుంభకోణం విషయంలో ఆరోపణలు వచ్చినప్పుడు రాజీనామా చేస్తానంటే కేసీఆర్ వద్దని చెప్పారని కవిత గుర్తుచేశారు.

తాను పార్టీకి అండగా ఉన్నప్పటికీ కొందరు తనను దూరం పెట్టాలని చూస్తున్నారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తాను కూడా కేసీఆర్ లాగే "తిక్కదాన్ని" అని, ఎవరికీ భయపడనని స్పష్టం చేశారు. తన ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆమె ఆరోపించారు. అంతర్గత విషయాలపై తాను రాసిన లేఖను ఎందుకు బయటపెట్టారని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చినప్పుడు బీఆర్ఎస్ ఏం చేసిందని నిలదీశారు. పార్టీ చేయాల్సిన పనుల్లో సగం తానే చేస్తున్నానని, కడుపులో బిడ్డను పెట్టుకుని ఊరూరా తిరిగానని ఆమె అన్నారు.పార్టీ ఫోరంలో మాట్లాడమని అంటున్నారని, ఫోరం లోపల ఏముందని, అందుకే బయట మాట్లాడుతున్నానని కవిత తెలిపారు. తనకు వెన్నుపోటు రాజకీయాలు తెలియవని, తాను ముందొకటి వెనుక మరొకటి మాట్లాడనని అన్నారు. వరంగల్ మీటింగ్ విజయవంతమైందని చెప్పుకునే వారిని చూసి జనం నవ్వుతున్నారని ఆమె ఎద్దేవా చేశారు. పార్టీని బలోపేతం చేసే తీరు ఇదేనా అని ప్రశ్నించారు. "లీకు వీరులను బయటపెట్టమంటే, గ్రీకు వీరుల్లా నాపై విరుచుకుపడుతున్నారు" అని కవిత వ్యాఖ్యానించారు.తాను కేసీఆర్‌ను ఎప్పుడు కలిసేది చెప్పనని, దానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదని కవిత తెలిపారు. కొత్త పార్టీ పెట్టాల్సిన అవసరం లేదని, ఉన్న పార్టీని కేసీఆర్ కాపాడుకుంటే చాలని సూచించారు. కొందరు తామే కేసీఆర్‌ను నడిపిస్తున్నామని చెప్పుకుంటున్నారని, ఆయనను నడిపించే వారు ఉన్నారా అని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ అని కవిత వ్యాఖ్యానించారు. పెయిడ్ ఆర్టిస్టులతో తనను తిట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ నాయకత్వంలో తప్ప ఎవరి నాయకత్వంలోనూ పని చేసేది లేదని స్పష్టం చేశారు.


# ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

సందర్భంగా గుర్తు చేశారు. ఇటీవల ఈశాన్య రాష్ట్రాల ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ ఢిల్లీలో జరిగిందన్న విషయాన్ని కూడా మోదీ పేర్కొన్నారు. ఇన్వెస్టర్లు భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. దీంతో, రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మరింత మెరుగవుతాయని తెలిపారు. 'గత నెలలో పహల్గాం దాడి తర్వాత చేపట్టిన ఆపరేషన్ సిందూర్.. భారత్‌లో ఉగ్రవాదాన్ని వ్యాప్తిచేసేవారికి తగిన సమాధానం. పహల్గాంలో ఉగ్రవాదులు చేసింది మానవత్వంపై దాడి. ఇప్పుడు ఉగ్రవాదంపై పోరాడేందుకు దేశం మొత్తం ఏకమైంది' అని చెప్పుకొచ్చారు. %వాస్తవానికి ప్రధాని మోదీ నేడు సిక్కింలో నేరుగా పర్యటించాల్సి ఉంది. అయితే, వాతావరణం అనుకూలించని కారణంగా ఈ పర్యటన రద్దైంది. దీంతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిక్కిం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సాహస క్రీడలకు హబ్‌గా మారే అవకాశాలు సిక్కింకు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. 'గ్యాంగ్‌టక్ లో జరుగుతున్న ఈ కార్యక్రమంలో నేను నేరుగా పాల్గొనాలనుకున్నాను. అందుకు వాతావరణం సహకరించలేదు. సిక్కిం సాహస క్రీడలకు కేంద్రంగా మారే అవకాశం ఉంది. మిగిలిన ఈశాన్య రాష్ట్రాలు కూడా ఈ దిశగా ముందుకు సాగాలని కోరుకుంటున్నాను' అని ప్రధాని పేర్కొన్నారు.

# కాంతి ఖడ్గం

# ఇజ్రాయెల్ చేతిలో లేజర్ వెపన్

**తొలిసారి వార్‌లో వినియోగించినట్టు వెల్లడి**
**ప్రత్యర్థి డ్రోన్లను కూల్చేసినట్టు వీడియో రిలీజ్**
**ఐరన్ బీమ్ వ్యవస్థలో ఇదో సరికొత్త ఆయుధం**
**హెజ్‌బొల్లా దాడులను అడ్డుకునేందుకు చర్యలు**
**వైమానిక రక్షణ వ్యవస్థలు,**
**లేజర్ వ్యవస్థల మోహరింపు**
**యుద్ధ విమానాల సంస్థ**
**రాఫెల్ ఆధ్వర్యంలో తయారీ**
**ప్రపంచంలోనే ఇది తొలి వెపన్ అంటున్న ఐడీఎఫ్**



ఇజ్రాయెల్ తమ అమ్ములపొదిలోని కాంతి ఖడ్గం శక్తిని యుద్ధంలో పరీక్షించింది. డజన్ల కొద్దీ ప్రత్యర్థి డ్రోన్లను కూల్చింది. తాము లేజర్ ఆయుధమైన ఐరన్ బీమ్ వ్యవస్థలో తక్కువ శక్తిమంతమైన ఆయుధం వాడినట్లు ఆ దేశ రక్షణ శాఖ, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) ప్రకటించాయి. ఈ సరికొత్త సిస్టమ్‌లో తక్కువ శక్తి లేజర్ బీమ్‌ను తాము ఇంటర్‌సెప్టర్‌గా యుద్ధంలో వాడినట్లు పేర్కొన్నాయి. దీన్ని ఈ ఏడాది ద్వితీయార్థంలో పూర్తిస్థాయిలో సైన్యానికి అందించనున్నట్లు వెల్లడించారు. ఈ వ్యవస్థను ఇజ్రాయెల్‌కు చెందిన రఫేల్ సంస్థ అభివృద్ధి చేసింది. హెజ్‌బొల్లా నుంచి డ్రోన్ల ముప్పు పెరగడంతో అనుకున్న సమయం కంటే వేగంగా దీన్ని రూపొందించినట్లు రక్షణశాఖ వెల్లడించింది.

'ప్రస్తుత యుద్ధంలో మా వైమానిక రక్షణ వ్యవస్థలతో సహా.. లేజర్ వ్యవస్థలను కూడా మోహరించాము. అవి చాలా అద్భుతంగా పనిచేశాయి. శత్రువులు ప్రయోగించిన ఆయుధాలను అద్భుతంగా అడ్డుకొని పౌరుల ప్రాణాలు కాపాడటంతోపాటు.. దేశ ఆస్తులను రక్షించాయి" అని ఐడీఎఫ్, ఇజ్రాయెల్ రక్షణశాఖ వెల్లడించాయి. ఈ మేరకు ఐరన్ బీమ్ వ్యవస్థ విజయవంతంగా డ్రోన్లను కూల్చివేసిన దృశ్యాలను ఇజ్రాయెల్ విడుదల చేసింది. మరోవైపు రఫేల్ సంస్థ చైర్మన్ యువల్ స్టెయింట్జ్ స్పందిస్తూ.."ప్రపంచంలోనే తొలిసారి అత్యంత శక్తిమంతమైన లేజర్‌ను పూర్తిగా వినియోగించి.. యుద్ధాల్లో ఇంటర్ సెప్టర్ వాడిన దేశంగా ఇజ్రాయెల్ నిలిచింది" అని పేర్కొన్నారు.ఇజ్రాయెల్ ఇప్పటివరకు మూడు శ్రేణుల్లో లేజర్ ఆయుధాలను అభివృద్ధి చేసింది. వీటిల్లో ఐరన్ బీమ్-ఎం అనేది భారీ వాహనాలపై అమర్చే శక్తిమంతమైన ఆయుధం. ఇది 50 కిలోవాట్ల శ్రేణి లేజర్‌తో ప్రత్యర్థి ఆయుధాలను కూల్చేస్తుంది. వివిధ లేయర్లు ఉండే రక్షణ వ్యవస్థల్లో భాగంగా దీన్ని వాడొచ్చు. ఐరన్ బీమ్‌లోనే తేలికపాటి వెర్షన్‌గా భావించి లైట్ బీమ్‌ను కూడా అభివృద్ధి చేశారు. దీన్ని చిన్న వాహనాలపై అమర్చి ఉపయోగించవచ్చు. ఇది 10 కిలోవాట్ల శ్రేణి హైఎనర్జీ లేజర్ ఆయుధం. యూఏవీలు, డ్రోన్ల దండుపై ప్రభావంతంగా పనిచేస్తోంది. దీంతో ప్రత్యర్థి డ్రోన్లను కూల్చడానికి అయ్యే ఖర్చు నామమాత్రమే అని రఫేల్ కంపెనీ వెల్లడించింది. ఏకకాలంలో కొన్ని కిలోమీటర్ల దూరంలోని 10 లక్ష్యాలను ఇది కూల్చగలదు. ఇక.. యుద్ధ నౌకల పైనుంచి వినియోగించే నేవల్ ఐరన్‌బీమ్‌ను కూడా ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్, రక్షణ శాఖ అభివృద్ధి చేశాయి. ఇది 100 కిలోవాట్ల హైఎనర్జీ లేజర్‌ను వాడి యుద్ధ నౌకలను రక్షిస్తుంది. యుద్ధనౌకలపై ఉన్న రక్షణ వ్యవస్థలు పెద్ద సంఖ్యలో దూసుకొస్తున్న ముప్పుతో (సాచురేటెడ్ అటాక్) బిజీగా మారినప్పుడు ఇది శక్తిమంతంగా పనిచేస్తుంది. కొన్ని వందల మీటర్ల నుంచి కొన్ని కిలోమీటర్ల దూరంలోని ముప్పును ఇది అడ్డుకొంటుంది. ఇంటర్‌సెప్షన్‌కు అయ్యే ఖర్చు కూడా చాలా నామమాత్రమని తయారీ సంస్థ రఫేల్ చెబుతోంది.

## మావోయిస్టు నేత హిడ్మా అరెస్ట్

గుర్తించిందన్నారు. మావోయిస్టులు డివిఎఫ్ బృందంపై కాల్పులు జ రపడంతో, స్వీయ రక్షణ కోసం పోలీసులు కాల్పుల జరిపారన్నారు. ఈ సం దర్భంలో మావోయిస్టులు అడవిలోకి పారిపోయారని తెలిపారు, కానీ హిడ్మా సమీపంలోని పొదల్లో దాక్కునే ప్రయత్నంలో పట్టుబడ్డాడన్నారు. హిడ్మా ఒడిశాతో సహా ఈ ప్రాంతంలో ఏడు ప్రధాన హింసాత్మక సంఘటనల్లో పాల్గొ న్నారని పోలీసులు వెల్లడించారు. అతను ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఎపి సరిహద్దు ప్రాంతాలలో మావోయిస్ట్ కార్యకలాపాలకు కీలక వ్యక్తిగా ఉన్నాడు. ఈ అరె స్టు లెఫ్ట్ వింగ్ ఎక్స్‌ట్రీమిజం నిర్మూలనలో ఒక ప్రధాన విజయంగా భావిస్తు న్నారు. తొలుత మావోయిస్టు అగ్రనేత మడావి హిడ్మా బలగాలకు చిక్కారు అని ప్రచారం జ రిగింది. ఆ తర్వాత పోలీసులు వివరాలు వెల్లడించిన తర్వాత బలగాలకు చిక్కిన హిడ్మా, అగ్రనేత హిడ్మా వేరని స్పష్టమైంది.

## ఇన్ని గొప్ప మనువాద సంస్కరణలు

## మా పేద విద్యార్థులకేనా?

మా పేద విద్యార్థులకేనా? మీ పిల్లలు చదివే కార్పొరేట్ స్కూల్స్‌లో కూడా అమలు చేయాలని మీ అధికారులకు చెప్పండి. అలాగే ముఖ్యమంత్రిగా, సంక్షేమ మంత్రిగా, సంపన్న వర్గాల ప్రతినిధిగా మీరు కూడా మీ టాయిలెట్ ఈ రోజు నుండే కడుక్కోండి, మీ మంత్రులతో, అధికారులతో కడిగించండి, గాంధీ భవన్‌లో మీ సహచరులతో కడిగించండి. ప్రతి రోజూ ఆ ఫోటోలను వీడియోలను తెలంగాణ ప్రజలతో షేర్ చేసుకోండి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

రేవంత్ రెడ్డి గారి బంగళాకు ఈ రోజు నుండి పోవడం మానేయాలని హౌస్ కీపింగ్ సోదరులకు మనవి. ప్రతిరోజూ అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా తూట్లుపొడుస్తున్నా, నిలదీయకుండా నిస్సిగ్గుగా అందులో బానిసలుగా కొనసాగుతున్న మా ఎస్సీ ఎస్టీ సోదరులు మల్లు భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహకు ఈ పోస్టు అంకితం అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. జై భీం.. జై తెలంగాణ.. అని ఆర్ఎస్పీ నినదించారు.

## పీఓకే ప్రజలు మనవాళ్లే, తిరిగి వస్తారు:

## రాజ్‌నాథ్ కీలక వ్యాఖ్యలు

భౌగోళికంగా వేరుపడి ఉన్నప్పటికీ, పీఓకే ప్రజలు మనవారేనని, ఏదో ఒకరోజు రాజకీయంగా భారత్‌లో తప్పక ఏకమవుతారని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. ఆ రోజు ఎంతో దూరంలో లేదని, పీఓకే దానంతట అదే తిరిగి వస్తుందని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పీఓకే ప్రజలకు భారత్‌తో విడదీయరాని, దృఢమైన సంబంధాలున్నాయని ఆయన పునరుద్ఘాటించారు."గ్రేట్ ఇండియా నిర్మించాలన్నదే మా సంకల్పం. పీఓకేలో కొందరు మాత్రమే తప్పుదారి పట్టారు. మనం ఏదైనా చేయగలం, అయితే శక్తితో పాటు సంయమనం కూడా చాలా ముఖ్యం" అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. దేశ రక్షణ రంగంలో "మేకిన్ ఇండియా" కార్యక్రమం ప్రాముఖ్యతను "ఆపరేషన్ సిందూర్" నిరూపించిందని ఆయన తెలిపారు. "మనం ఇప్పుడు మన దేశంలోనే ఫైటర్ జెట్లు, మిసైల్ సిస్టమ్స్ నిర్మించుకుంటున్నాం. అంతేకాకుండా, కొత్త తరం యుద్ధ టెక్నాలజీలపైనా ప్రత్యేకంగా దృష్టి సారించాం," అని మంత్రి వివరించారు."ఆపరేషన్ సిందూర్" సమయంలో వినియోగించిన దేశీయంగా అభివృద్ధి చేసిన వ్యవస్థలు యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేశాయని రాజ్‌నాథ్ సింగ్ గుర్తుచేశారు. "శత్రువుల రక్షణ కవచాన్ని ఛేదించుకుని మనం ఎంత దూరం వెళ్లగలమో నిరూపించాం. టెర్రరిస్టు స్థావరాలను, ఆ తర్వాత శత్రువులకు చెందిన సైనిక స్థావరాలను ఎలా ధ్వంసం చేశామో మీరంతా చూశారు. మేం ఇంకా చాలా చేయగలం. బలం, నిగ్రహం మధ్య సమన్వయాన్ని ప్రపంచానికి చాటిచెప్పాం" అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా పాకిస్థాన్‌పై ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాద వ్యాపారాన్ని నడపడానికి పెద్దగా ఖర్చు కాకపోవచ్చు కానీ, దాని వల్ల భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, ఈ విషయం ఇప్పుడు పాకిస్థాన్‌కు బాగా అర్థమవుతోందని హెచ్చరించారు.పాక్ ఆక్రమిత కశ్మీర్ మనదేనని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. అక్కడి ప్రజలు భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. అతి త్వరలో పీవోకేను స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేశారు. ఢిల్లీలో నేడు జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పీఓకే ప్రజలకు భారత్‌తో విడదీయరాని, దృఢమైన సంబంధాలున్నాయని ఆయన పునరుద్ఘాటించారు.పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ప్రజలు మన కుటుంబసభ్యులు అని రాజ్‌నాథ్ తెలిపారు. భౌగోళికంగా వేరు పడిన వారు ఎప్పటికైనా ఇండియాలో కలుస్తారని ఆయన పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ చాలా బలంగా ఉందన్నారు. పీవోకేలోని చాలా మంది ప్రజలు ఇండియాలో కలవాలని కోరుకుంటున్నారని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు. కొంతమంది మాత్రమే దీనిని వ్యతిరేకిస్తున్నారని ఆయన వివరించారు. పీవోకే ప్రజలు ఏదో ఒక రోజు భారత్‌లో ఏకమవుతారని.. ఆ రోజు ఎంతో దూరంలో లేదన్నారు. పీవోకే దానంతట అదే వస్తుందని.. అక్కడున్న వారికి ఇండియాతో దృఢమైన బంధాలు ఉన్నాయని రక్షణ మంత్రి పేర్కొన్నారు. పీవోకేలోని మెజారిటీ ప్రజలు భారత్‌లో కలవాలని కోరుకుంటున్నారని.. కొందరు మాత్రమే తప్పుదారి పట్టారని చెప్పుకొచ్చారు. మనం ఏదైనా చేయగలమని.. అయితే శక్తితో పాటు సంయమనం కూడా చాలా అవసరమని స్పష్టం చేశారు రాజ్‌నాథ్. మేకిన్ ఇండియా ఆవశ్యకత ఏంటో ఆపరేషన్ సిందూర్‌తో అందరూ గ్రహించారని వ్యాఖ్యానించారు.

## మద్యం తాగిన తర్వాత మనిషి

## మృగంలా మారుతాడు

ఎలా కల్పించాలి ' అని జస్టిస్ బీవీ నాగరత్న , జస్టిస్ సతీష్‌చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. దోషి చేసిన అభ్యర్థనను తిరస్కరించింది. కార్డియాలజిస్ట్ అయిన ఒక వ్యక్తి భార్యతో విడిపోయి వారణాసిలో నివసిస్తున్నాడు. ఈ క్రమంలో తన ఏడేళ్ల కుమార్తెపై అత్యాచారానికి పాల్పడి భార్యకు విషయం తెలియజేశాడు. కుమార్తెను తన వద్దకు తెచ్చుకున్న ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది.న 2018 నాటి ఈ సంఘటనలో నిందితుడిని న్యాయస్థానం దోషిగా తేల్చి శిక్ష విధించింది. దీనిపై సుప్రీంని ఆశ్రయించగా, అతడి పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది.

## దాడి చేయాలని అనుకున్నాం

## భారత్ ముందుగా అటాక్ చేసింది

ఈ వ్యాలు చేశారు. పాక్ ఆర్మీ ఫీల్డ్ మార్షన్ ఆసిమ్ మునీర్ నేతృత్వంలో పాక్ సైన్యం మే 10 ఉదయం ప్రార్థనల తర్వాత భారతదేశంపై దాడి చేయాలని ప్లాన్ చేసినట్లు చెప్పారు. అయితే, తెల్లవారకముందే పాకిస్తాన్‌లోని వివిధ ప్రావిన్సుల్లోని వైమానిక స్థావరాలపై భారత్ లాంగ్ రేంజ్ సూపర్ సోనిక్ మిస్సైల్ బ్రహ్మోస్ ని ప్రయోగించిందని పాక్ ప్రధాని అన్నారు.."మే 9-10 రాత్రి, భారత దురాక్రమణకు మేము తగిన విధంగా స్పందించాలని నిర్ణయించుకున్నాము. గుణపాఠం నేర్పడానికి ఫజ్ర్ ప్రార్థనల తర్వాత ఉదయం 4.30 గంటలకు మన సాయుధ దళాలు చర్య తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. కానీ ఆ గంట రాకముందే, భారతదేశం మరోసారి బ్రహ్మోస్‌ను ఉపయోగించి క్షిపణి దాడిని ప్రారంభించింది, రావల్పిండిలోని విమానాశ్రయంతో సహా పాకిస్తాన్‌లోని వివిధ ప్రావిన్సులను లక్ష్యంగా చేసుకుంది" అని షరీఫ్ లాచిన్‌లో తన ప్రసంగంలో అన్నారు.పాకిస్తాన్‌పై మే 10న భారత్ తీవ్ర దాడి చేసింది. భారత సైనిక స్థావరాలు, సివిల్ ఆస్తుల్ని లక్ష్యంగా చేసుకుని డ్రోన్, క్షిపణులని పాకిస్తాన్ ప్రయోగించిన తర్వాత, భారత్ పాక్ వైమానిక ఆస్తులే లక్ష్యంగా విరుచుకుపడింది. పాక్ సైన్యం హెడ్ క్వార్టర్ అయిన రావాల్పిండికి సమీపంలో ఉన్న నూర్ ఖాన్‌తో పాటు, రఫీకి, మురిద్, రహీమ్ యార్ ఖాన్, సుక్కూర్ మరియు చునియన్‌లోని పాకిస్తాన్ సైనిక స్థావరాలపై భారతదేశం దాడులు చేసింది. స్కార్డు, భోలారి, జకోబాబాద్ మరియు సర్గోధాలోని వైమానిక స్థావరాలు కూడా విస్తృతంగా దెబ్బతిన్నాయి. మొత్తం 11 పాకిస్తాన్ వైమానిక స్థావరాలపై భారత్ విరుచుకుపడింది.

## గిగ్ వర్కర్ల హక్కులకు

## కాంగ్రెస్ పెద్దపీట.. రాహుల్

న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గిగ్ వర్కర్ల (ఆన్‌లైన్ వేదికల ద్వారా పనిచేసేవారు) హక్కులు, సంక్షేమంపై గురువారం కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా గిగ్ కార్మికులు తనతో పంచుకున్న ఆవేదనను గుర్తుచేసుకున్నారు. "మాకు రేటింగ్ కాదు, హక్కులు కావాలి. మేము మనుషులమే కానీ, బానిసలం కాదు" అని వారు వ్యక్తం చేసిన అభిప్రాయాలు తన మదిలో బలంగా నాటుకుపోయాయని ఎక్స్ (ట్విట్టర్)లో పేర్కొన్నారు. గిగ్ కార్మికుల భద్రత, న్యాయమైన ఒప్పందాలపై కర్నాటక ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ చారిత్రాత్మకమైందని అభివర్ణించారు.

కర్నాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం గిగ్ వర్కర్ల హక్కులు, గౌరవం, భద్రతకు హామీ ఇస్తూ ఒక ఆర్డినెన్స్ జారీ చేయడం చారిత్రాత్మక ముందడుగు అని రాహుల్ ప్రశంసించారు. ఎండ, వాన, చలి వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకుని గిగ్ కార్మికులు మనకు ఆహారం, నిత్యావసర వస్తువులు చేరవేస్తారని అన్నారు. అయినప్పటికీ, వారు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎలాంటి వివరణ లేకుండా యాప్‌ల నుంచి వారిని బ్లాక్ చేయడం, అనారోగ్యానికి గురైతే సెలవులు కూడా మంజూరు కాకపోవడం, వారికి చెల్లించే మొత్తాలు పారదర్శకత లేని అల్గోరిథమ్‌ల ద్వారా నిర్ణయించబడటం వంటివి గిగ్ వర్కర్ల ప్రధాన సమస్యలని ఆయన వివరించారు.

ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..
శుక్రవారం 30 మే 2025

# సివిల్స్ ర్యాంకర్ సాయి శివానికి అభినందన... సన్మానించిన టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్



**హైదరాబాద్ మే 29 ఈరోజు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** సివిల్స్‌లో ప్రతిభ కనబరిచి 11వ ర్యాంకు సాధించిన వరంగల్‌కు చెందిన ఇట్టబోయిన సాయి శివానిని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అభినందించారు. తన తల్లిదండ్రులు రాజు, రజితతో కలిసి సాయి శివానిని ఆయన సత్కరించారు. సివిల్స్ ర్యాంకర్ సాయి శివాని మేనమామ ప్రకాశ్ రావు ఆర్టీసీలో డీఎం హోదాలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో గురువారం ఆమె తన కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా సంస్థ ఎండీ వీసీ సజ్జనర్‌ను కలిశారు,సాధారణ కుటుంబానికి చెందిన సాయి శివాని.. సివిల్స్‌లో చిన్న వయసులోనే అత్యుత్తమ ర్యాంకు సాధించి యువతకు స్ఫూర్తిగా నిలిచారని ఈ సందర్భంగా సజ్జనర్ కొనియాడారు. ఈ డిజిటల్ యుగంలో స్మార్ట్ ఫోన్ ముట్టుకోకుండా, సోషల్ మీడియా జోలికి వెళ్లకుండా అనుకున్న లక్ష్యాన్ని ఆమె సాధించారని ప్రశంసించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ఉన్నతంగా రాణించాలని ఆమెకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునిశేఖర్, సిరిసిల్ల డీఎం ప్రకాశ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ డివిజన్ నుండి జైహింద్ సభకు తరలివెళ్లిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**రంగారెడ్డి మే 29 ఈరోజు తెలంగాణ న్యూస్:** ఆపరేషన్ సిందూర్ ను రాజకీయంగా వాడుకుంటున్న బీజేపీని ఎండగట్టడం, భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణ పై ట్రంప్ వ్యాఖ్యలకు మౌనంగా ఉన్న ప్రధాని మోడీ తీరును విమర్శించడం, సైనికులకు సంఘీభావం తెలపడమే లక్ష్యంగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు బాచుపల్లి రోడ్డులో నిర్వహిస్తూ ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జైహింద్ యాత్ర సభ కార్యక్రమానికి 124 ఆల్విన్ కాలనీ డివిజన్ తరపునుండి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భారత సైన్యానికి మద్దతు తెలుపుతూ జైహింద్ కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ నేతలు...



**హైదరాబాద్ మే 29 ఈరోజు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లి రోడ్ లో భారత సైన్యానికి మద్దతు తెలుపుతూ జైహింద్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగావిఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ కాలేజ్ నిజాంపేట్, బాచుపల్లి రోడ్డు లో ర్యాలీ చేపట్టి అనంతరం కే జి ఆర్ కన్వెన్షన్ వద్ద సభ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపిటి జైపాల్ మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కార్పొరేషన్ చైర్మన్లు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవ వేడుకలు..

**గన్నేరువరం, ఈరోజు తెలంగాణ. మే 29:** గన్నవరం మండలం కాసింపేట గ్రామంలో ఎస్సీ ఎస్టీలపై అంటరానితనం నిర్మూలించడానికి మరియు దురాగతాలను నివారించడానికి షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూల్ తెగలు (పి వో ఏ) సవరణ చట్టం, 2015 నెంబర్1 నుండి 2016 సెక్షన్ 5 ప్రకారం ప్రతి నెల 30వ తేదీన ఒక గ్రామంలోనూ పౌర హక్కుల దినోత్సవన్ని నిర్వహించాలని మరియు నివేదికను సమర్పించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈనెల పౌర హక్కుల దినోత్సవన్ని 30 05 2025 నా మండలంలోని కాసంపేట గ్రామంలో నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో, మండల పరిషత్ అధికారి డి శ్రీనివాస్,ఎస్ఐ తాండ్ర నరేష్, ఆర్ ఐ రజనీకాంత్ రెడ్డి మరియు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, ఎండోమెంట్ శాఖ అధికారులు మరియు ప్రత్యేక అధికారి, అంబేద్కర్ సంఘాలు, మతపరమైన ప్రముఖులు మొదలైన అన్ని ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొననున్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**శేరిలింగంపల్లి ఈరోజు తెలంగాణ మార్చి 28** 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో పదిహేను లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారు ఎఇ శ్రావణి తో కలిసి పరిశీలించడం జరిగింది. కాలనీ లో కొన్ని ఇండ్లు తక్కువ ఎత్తులో ఉండడంతో రోడ్డు నిర్మిస్తే హైట్ పెరిగి వర్షాకాలంలో ఇబ్బంది అవ్వుతుందని కాలనీ వాసులు కార్పొరేటర్ గారి దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ గారు వరద నీరు ఇండ్లలోకి చేరకుండా తగు జాగ్రత్తలు తీసుకొని సీసీ రోడ్డు నిర్మించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, మల్లేష్, ముజీబ్, ఫారూఖ్, ఖలీమ్, రాజుగౌడ్, శ్రీను, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# శేర్లింగంపల్లి బిసి మహిళా సంక్షేమ సంఘం ఆవిర్భావం

**శేరిలింగంపల్లి. ఈరోజు తెలంగాణ. మే 28** బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంఘాల నిర్మాణం లో భాగంగా శేరిలింగంపల్లి మహిళా సంక్షేమ సంఘం ఆవిర్భావం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో గ్రామం నుండి హైదరాబాద్ పట్టణం వరకు ప్రతి గ్రామం బస్తి, కాలనీలో గల్లీ గల్లీకి బీసీ సంఘాలు ఏర్పాటు చేసే క్రమంలో అడ్వకేట్ రమేష్ యాదవ్ శేరి లింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షుల ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా బేరి రామచంద్ర యాదవ్ మరియు బృందం ద్వారా శేరిలింగంపల్లిలో మహిళా సంక్షేమ సంఘం ఆవిర్భావం జరిగింది. శేరిలింగంపల్లి సంక్షేమ సంఘ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి మహిళా సంఘం కోఆర్డినేటర్ గా శ్రీమతి లలితారాణి గారిని నియమించి నియామక పత్రం ఇవ్వడం జరిగింది. పూర్తిస్థాయి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు శేరిలింగంపల్లి తదుపరి సమావేశంలో మహిళా మణులను సమావేశానికి ఆహ్వానించి పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు పేర్కొనడం జరిగింది. మహిళలు కూడా మేముఎంతో మాకంత ఆకాశంలో సగం ఉన్నట్టుగానే పురుషులతో పాటు మేము కూడా సమస్యలున్న బీసీల న్యాయపోరాటంలో సామాజిక న్యాయం ఆర్థిక న్యాయం రాజకీయ న్యాయం కోసం పోరాటం చేస్తామని ముందుకు వస్తున్న తరుణంలో ఈ సమావేశం జరిగింది. మొదటగా ప్రారంభ సమావేశాన్ని

ఉద్దేశించి శేరిలింగంపల్లి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ మాట్లాడుతూ మహిళలందరూ ముందుకొచ్చి మహిళా సంఘాలు ఏర్పాటు చేసుకోవడం శుభసూచకం మొదటగా శేరిలింగంపల్లి నియోజక వర్గం మరియు మండల్ ఏరియాలో సంఘాలు నిర్మాణం గావించి ప్రతి కాలనీలో బస్తీలు మహిళా సంక్షేమ సంఘాలు ఏర్పాటు చేస్తామని అందులో భాగంగానే మొదటగా సమావేశపరిచి మహిళా సంఘం ఆవిర్భావం చేయడం జరిగిందని తెలిపారు.నర్సింగ్ ముదిరాజ్ మియాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మరియు శేరిలింగంపల్లి బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మన ఐకమత్యమే మనకు బలం 75 సంవత్సరాల స్వాతంత్రంలో మనకు నిర్మాణ లోపం వల్ల ఐకమత్యం లేక ఎక్కడ బీసీలకు న్యాయం జరగలేదు. ఈ తరుణంలో బీసీ లందరూ ఏకమవడం అందులో సగభాగమైన మహిళలు కూడా ముందుకు వచ్చి తమ తమ సంఘాలను గట్టిపరచుకోవడం సంతోష్ దాయకం అన్ని విధాలా శ్రేయస్కరం. మండలంలోనిఏ పని గానీ కలెక్టర్ ఆఫీస్ లో ఏపని గానీ , పోలీసు కేసులుఏ పని గాని ఏవైనా మనం అందరం కలిసి సంఘాలుగా ఉంటే ఒకటేమిటి అన్ని సమస్యలు దూరం చేసుకోవటానికి పోరాడుదాం ఇందులో భాగంగానే బీసీలకు న్యాయం సామాజిక న్యాయం కోసం పోరాడుదాం అని మహిళ లకు పిలుపునిచ్చారు

బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తన సందేశంలో మహిళలందరూ ఏకం కావాలి. మహిళలందరూ ఏకమైతేనే సమస్యలు దూరం అవుతాయి 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని అందులో భాగంగా 33 శాతం లో నుండి 50 శాతం బీసీ మహిళలకు కేటాయించాలని చెప్పడం జరిగిందిమన ఐక్య వేదిక ఆధ్వర్యంలో బీసీల ఐకమత్యమే మనకు ముఖ్యం బీసీల ఐక్యమత్యంతో రాజ్యాధికారం సాధించుకుందాం అని ఇంతవరకు మనకు బీసీలకు న్యాయం జరగలేదు రాజకీయ సామాజిక ఆర్థిక న్యాయం కోసం బిసి కులాలు బిసి సంఘాలు అన్ని పోరాడాలని అందులో భాగంగానే మహిళలు కూడా ముందుకు వస్తున్నందుకు చాలా ఆనంద దాయకం ముఖ్యంగా బస్తీ బస్తీకి, ప్రతి కాలనీలో మహిళా సంఘాలు ఏర్పాటు చేయాలని బేరి రామచంద్ర యాదవ్ గారిని అడ్వకేట్ రమేష్ గారిని కోరడం జరిగింది మన ఐకమత్యమే మనకు బలం ఎలాంటి సమస్యలైనా మనకు తీరటానికి సంఘాలు ప్రతి గల్లి గల్లి లో ఉండాల్సిందేనని పేర్కొన్నారు మహిళా సంఘాలు బలోపేతమైతే మన కాలనీలో గాని బస్తీల్లో గాని ఉన్న సమస్యలు కూడా మున్సిపల్ మండల్ కలెక్టర్ ఆఫీస్ ల ద్వారా తీర్చడానికి ఛాన్స్ ఉంటుంది మీ వెంట శేర్లింగంపల్లి సంక్షేమ సంఘం పూర్తి స్థాయిలో మరియు బీసీ ఐక్యవేదిక బీసీ ఫెడరేషన్ అన్ని మీ వెంట ఉంటాయని ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని మనం అధికార సాధనలో అందరూ కలిసి పోరాటం చేద్దామని ఉద్యమంలో మహిళలు కూడా భాగస్వాములు కావాలని కోరడం జరిగింది ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ మన ఐకమత్యమే మనకు బలం స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన బీసీలకు న్యాయం జరగలేదు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా న్యాయం కోసం పోరాటం ఉద్యమం చేయటం తప్పనిసరి అయింది రాబోవు లోకల్ బాడీ ఎలక్షన్లో సర్పంచి నుండి హైదరాబాద్ మేయర్ వరకు 42% రిజర్వేషన్ కల్పించి తీరాలని లేదంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తూ. ఈ ఉద్యమం మహిళలు కూడా భాగస్వాములు కావాలని పేర్కొనడం జరిగింది కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తామని వాగ్దానం ప్రకారం అమలు చేయుటకు జీవో వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు అడుక్కుంటే అధికారం ఎవరు ఇవ్వరు మనం బిసి నాయకులు మహిళలు పోటీ చేసి గెలుద్దాం అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో పాల్గొని మన సీఎం మన పీఎం చేసుకుందామని గంటపత్రంగా చెప్పడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం మొత్తం 33 జిల్లాలు మరియు మునిసిపాలిటీలు కార్పొరేషన్ లో కూడా గల్లీ నుండి హైదరాబాద్ పట్టణం వరకు ప్రతి ఏరియాలో బీసీ సంఘాలు ఏర్పాటు చేస్తామని అందులో భాగంగానే మహిళా సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని కోఆర్డినేటర్ గా ఈరోజు నియామకం జరిగిన శ్రీమతి లలిత గారికి శుభాకాంక్షలు తెలుపుతూ మీ పని తనమే మిమ్మల్ని ముందుకు తీసుకెళ్లాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రసంగం ముగించారు. బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కృష్ణ గారు మాట్లాడుతూ మహిళా సంఘాలు అదేవిధంగా ప్రతి కాలనీలో పెట్టాలని బీసీ సంఘాలను ప్రతిభ ప్రతి ఏరియాలో కూడా మనం నిర్మాణం చేసుకుందామని మండల్ కలెక్టర్ ప్రభుత్వ కార్యాలయంలో ఏ పని ఉన్న నేను సహకరించి మీతో పాటు పని చేస్తానని చెప్పడం జరిగింది. ఆఖరిగా సమీక్షలో భాగంగా శేరిలింగంపల్లి అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ మహిళలను హాజరైన పెద్దలను ఉద్దేశించి ఇకముందు శేరిలింగంపల్లి అన్ని బస్తిలో అన్ని డివిజన్లో అన్ని కాలనీలో బీసీ సంక్షేమ సంఘాలు ఏర్పాటు నిర్మాణంలో అందరు సహకరించాలని న్యాయపరంగా నేను అడ్వకేట్ ఉన్నందుకు ఏ పనినైనా చేసి పెడతానని తెలియజేయడం జరిగింది. ఈ మహిళా సంఘం ఆవిర్భావ సమావేశం శేరిలింగంపల్లి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ముఖ్యఅతిథిగాబీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేరి లింగంపల్లి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి కృష్ణ సంయుక్త కార్యదర్శి కార్యవర్గ సభ్యులు అన్నూబాయ్ సింగ్, మహిళా సంఘం కోఆర్డినేటర్ శ్రీమతి లలిత రాణి, ఆర్ అనిత ఎం సునంద జి నాగమణి విజయలక్ష్మి బి శ్రీదేవి న్యూ సంఘమా నిక ఎం మమత సురేఖ , మహిళల ఆవిర్భా వ సమావేశం విజయవంతంగా ముగించారు.



# చందానగర్ జిహెచ్ఎంసి డి సీ సాబ్ చర్య తీసుకుంటారా లేదా...!

**శేరిలింగంపల్లి మే 29 ఈరోజు తెలంగాణ న్యూస్ ప్రతినిధి: ఆర్కే** భవనం పైనుంచి ప్రమాదవశాత్తు కిందపడి భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మియాపూర్ లోని మదీనగూడలో నిర్మాణంలో ఉన్న భవనంలో కార్మికుడిగా పనిచేస్తున్న చత్తీస్ ఘడ్ చెందిన బికెన్ (21) ప్రమాదవశాత్తు భవనం పైనుండి మూడవ అంతస్తు నుంచి కింద పడిపోయాడు.ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి బికెన్ తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందాడు. జరిగిన సంఘటన తెలుసుకున్న పోలీసులు స్థలానికి చేరుకొని పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు. అనంతరం భవన యజమాని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. భావన నిర్మాణ కార్మికుడికి సరైన ఆధారాలు లేకపోవడంతో జారిపడినట్లు తెలుస్తోంది. ఇందులో భవన యజమానికి బాధ్యత ఉందని, తక్షణమే ఇతనిని అరెస్టు చేసి బాగున్నాను నిర్మాణాన్ని నేర్పుదాయాలా పోలీసులు చేయాలని బాధితులు డిమాండ్ చేశారు, మియాపూర్ లోని మదినాగూడలో కొనసాగుతున్న నిర్మాణం పట్ల యాజమాన్యం సరైన రక్షణ చర్యలు తీసుకోకపోవడంతోనే ప్రమాదం చోటు చేసుకుందని కార్మిక సంఘం ప్రతినిధులు ఆరోపిస్తున్నారు.యాజమాన్యం మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు.చర్యలు తీడుకుంటాం:చందానగర్ డీసీ మోహన్ రెడ్డిమియాపూర్ మదినాగుడలో అక్రమంగా కొనసాగుతున్న నిర్మాణంపై చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే సదరు నిర్మాణంపై స్పీకింగ్ ఆర్డర్స్ ఉన్నాయి. మరోసారి పరిశీలించి, అనుమతులు రద్దు చేసి,



భవనాన్ని సీజ్ చేస్తాంమని, చందానగర్ డీసీ మోహన్ రెడ్డి అన్నారు.

**శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఇదే తంతు...**

నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన జోనల్ కమిషనర్ నాలుగు నుండి ఏడు అంతస్తుల వరకు అనుమతులు ఎలా ఇస్తున్నాడో తెలుసుకోవాల్సిన అవసరం చాలా ఉందని పట్టణ ప్రజలు ముక్కు మీద వేలేసుకుంటున్నారు, ఎవరు ఇందులో హస్తముందని మీడియా కోడై కూసిన చైన్ మెన్లు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, అవుట్సోర్సింగ్ ఐలయ్య లాంటి వ్యక్తుల ద్వారా భావన యాజమాన్యానికి వీళ్లకు లింకులు ఉన్నట్లు తెలుస్తోందని ప్రజల సమాచారం, ఈ సమాచారాలను పక్కనపెట్టి భవన నిర్మాణ యజమానులకు, జోనల్ కమిషనర్ కార్యాలయంలో పనిచేసే టౌన్ ప్లానింగ్ అధికారులపై ఆర్టిఐ యాక్ట్ ప్రకారం కింద తగిన సూచనలు తీసుకొని ఫిర్యాదు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత మీడియాకి ఉందని తెలుస్తోంది, దొంగలు దొంగలు కలిసి ఉల్లు పంచుకున్నట్లు తయారయ్యారని ఇలాంటి వాళ్లను నల్లమల అడవిలో, అచ్చంపేట నాగర్ కర్నూల్, కొల్లాపూర్ జిల్లాలకు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు, ఇలాంటి సిబ్బంది ఉన్నా లేకున్నా ఒకటే నన్ని ప్రజలు భావిస్తున్నారు

ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..

శుక్రవారం 30 మే 2025

# కొల్లాపూర్ లో అక్రమ గోవదశాలను అరికట్టండి.

**కొల్లాపూర్, మే 29( ఈరోజు తెలంగాణ ప్రతినిధి).** కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో అక్రమం గా నిర్వహిస్తున్న గోవదశాలను అరికట్టాలని భజ రంగ్ దళ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కొల్లాపూర్ (అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం) మున్సిపాలిటీ అధికారులకు గురువారం వినతి పత్రము ను అందజేశారు. ఈ సందర్భం గా భజరంగ్ దళ్ నాయకులు మాట్లాడుతూ హిందువులు ఎంతో గౌరవం గా పూజించేటు వంటి గోమాతను హిందువుల మనోభావాలను కించపరిచే విధం గా కొల్లాపూర్ పట్టణం లో కొందరు వ్యక్తులు గోవదశాలను నడుపుతున్నారని వారు అన్నారు.గోవులను వధిస్తున్న వ్యక్తులకు కొందరు రాజకీయ నాయకులు సహకరిస్తు అ గోవద శాలలను నడిపిస్తావున్నారు అని భజరంగ్ దళ్ నాయకులు విమర్శించారు.

వ్యవసాయానికి పనిచేసేటువంటి ఎద్దులను, పూజించే ఆవులను రైతుల ముసుగులో కొందరు గో వద కులు కోనుగోలు చేసి ఎలాంటి అనుమతులు లేకుండా ఇతర ప్రాంతాలలో వున్న గోవదశాలకు వాహనాల ద్వారా పంపిస్తూ, వాటిని గుర్తు చప్పుడు కాకుండా వద చేసి వాటి మాంసాన్ని ఆక్రమం గా విక్ర హిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భజరంగ్ దళ్ డిమాండ్ చేశారు .హిందు మనోభావాలను పరిగణనలోకి తీసుకోవాలని గోవులను వధిస్తున్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొల్లాపూర్ పురపాలక సంఘం కమిషనర్ కు, కొల్లాపూర్ పోలీసు శాఖ వారి కి



పులి భరత్ (కొల్లాపూర్ భజరంగ్ దళ్ టౌన్ సంయోజక్,) భజరంగ్ దళ్ నాయకులు మహేష్, రవి, శివమణి, సాకేత్ ,హేమంత్, సహా, రాగూర్, గణేష్ ,శివ శర్మ లు వినతి పత్రంను అందజేశారు.

# రైతులు ఎవరు నకిలీ విత్తనాల బారిన పడొద్దు

## నూతన విత్తన చట్టంపై అవగాహన సదస్సు

**నర్సింహులపేట మే 29 ఈరోజు తెలంగాణ. ప్రతినిధి కొమిరే యాకయ్య** నూతన విత్తన చట్టంను రూపొందించి నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న నూతన విత్తన చట్టంపై ముసాయిదా సమావేశాన్ని గురువారం మండల కేంద్రంలోని పెద్దనాగరం స్టేజ్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో 1966 లో ఏర్పాటుచేసిన విత్తన చట్టం అమలులో ఉందని,ఈ విత్తన చట్టం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉందని పేర్కొన్నారు. ఈ చట్టంలోని కొన్ని లొసుగుల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.దీనిని అరికట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం సమగ్ర విత్తన చట్టం తెచ్చేందుకు నిర్వహించిందన్నారు. అందులో భాగంగా ఏడుగురు సభ్యులతో కూడిన డ్రాఫ్టింగ్ కమిటీని నియమించిందని తెలిపారు. డ్రాఫ్టింగ్ కమిటీ లోని సభ్యులు రాష్ట్రంలోని పలు జిల్లాలలో రైతులతో సమావేశాలు నిర్వహించి ముసాయిదా తీర్మానాన్ని జూన్ 30 లోపు ప్రభుత్వానికి అందజేయనున్నట్లు వివరించారు. రాష్ట్రంలో సమగ్ర విత్తన చట్టం అమల్లోకి వస్తే రైతులకు నాణ్యమైన వంగడాలు అందుబాటులోకి రావడమే కాకుండా, నకిలీ విత్తనాల బాధ తప్పుతుందని, పంట నష్టపరిహారం త్వరగా అందుతుందని వివరించారు.అనంతరం ప్రముఖ న్యాయవాది,రాష్ట్ర వ్యవసాయ,రైతు సంక్షేమ సంఘం సభ్యులు మేక సునీల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పరిచిన



ముసాయిదా కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతుల సూచనలు,వ్యవసాయ నిపుణుల సలహాలు తీసుకోనున్నట్లు తెలిపారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని, సమగ్ర విత్తన చట్టంతో అన్నదాతలకు ఎంతో మేలు చేకూరుతుందని వివరించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో సమగ్ర విత్తన చట్టం బిల్లును ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విధాన సలహాదారిదొంతి నరసింహ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి శరత్ చంద్ర, రైతులు సోమిరెడ్డి, అశోక్ రెడ్డి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.మర్శించారు.

వ్యవసాయానికి పనిచేసేటువంటి ఎద్దులను, పూజించే ఆవులను రైతుల ముసుగులో కొందరు గో వద కులు కోనుగోలు చేసి ఎలాంటి అనుమతులు లేకుండా ఇతర ప్రాంతాలలో వున్న గోవదశాలకు వాహనాల ద్వారా పంపిస్తూ, వాటిని గుర్తు చప్పుడు కాకుండా వద చేసి వాటి మాంసాన్ని ఆక్రమం గా విక్ర హిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భజరంగ్ దళ్ డిమాండ్ చేశారు .హిందు మనోభావాలను పరిగణనలోకి తీసుకోవాలని గోవులను వధిస్తున్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొల్లాపూర్ పురపాలక సంఘం కమిషనర్ కు, కొల్లాపూర్ పోలీసు శాఖ వారి కి పులి భరత్ (కొల్లాపూర్ భజరంగ్ దళ్ టౌన్ సంయోజక్,) భజరంగ్ దళ్ నాయకులు మహేష్, రవి, శివమణి, సాకేత్ ,హేమంత్, సహా, రాగూర్, గణేష్ ,శివ శర్మ లు వినతి పత్రంను అందజేశారు.

# ప్రజలకు ప్రభుత్వాలకు మధ్యన సంధాన కర్తలు జర్నలిస్టులే....

**కొల్లాపూర్, మే 29(ఈ రోజు తెలంగాణ ప్రతినిధి: యస్.పి.మల్లిఖార్జున సాగర్)** ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్యన సంధాన కర్త లు జర్నలిస్ట లే అని, జర్నలిస్టులు ఎంత నిఖచ్చి గా వార్తలు సేకరించి వాస్తవాలను ప్రజలకు చేరవేస్తూ సమాజాభివృద్ధికి పాటు పడితే సమాజం అంత అభివృద్ధి చెందుతుంది అని,పాలకులు కూడా ప్రజాభిప్రాయాల మేరకు కృషి చేస్తారని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి అన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యం లో మన్ననూరు లో గురువారం ప్రారంభం అయినా నాగర్ కర్నూల్ జిల్లా విలేకరుల పునశ్చరణ తరగతుల కు ఆయన తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాస రెడ్డి తో కలిసి దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు నిక్కచ్చిగా వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని విలేకరులు తీసుకొచ్చే ప్రజా సమస్యల పరిష్కారము కొరకు రాజకీయ నాయకులు చిత్తశుద్ధితో కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జర్నలిజం లోకి నూతనముగా వచ్చిన జర్నలిస్టులకు వార్త సేకరణ వార్తలు పంపించడం పాటించవలసిన నియమ నిబంధనల గురించి విలేకరికి ఉండవలసిన నిబద్ధత నిజాయితీ ల గురించి విలేకరులకు తెలియజేశారు. ఆంధ్రజ్యోతి మాజీ సంపాదకులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీని అందిపుచ్చుకొని విలేకరులు కూడా వార్త సేకరణ వార్తలను పంపే విధానంలో కూడా నూతన పద్ధతులను అవలంబించాలని అప్పుడే మారుతున్న కాలానికి అనుగుణంగా విలేకరులు ప్రజల సమస్యలను రాజకీయ నాయకుల దృష్టికి తీసుకు వెళుతూ వాటిని పరిష్కారము చేసేందుకు కృషి చేయగలుగుతారని అన్నారు. అటవీ శాఖ అధికారిని శ్వేత మాట్లాడుతూ అటవీ శాఖ ఆధ్వర్యం లో జరుగుతున్న గిరిజనుల అభివృద్ధి, పర్యాటక అభివృద్ధి,వన్య ప్రాణుల సమంరక్షణ ల గురించి విలేకరులు ఎప్పటి కప్పుడు పత్రికల ద్వారా వెలుగులోకి తీసుక వస్తున్నదుకు కు కృతజ్ఞతలు తెలియజేసారు.కొన్ని నియమ నిబంధనల మూలం గా విలేకరులు అడిగిన సమాచారం ను అందించలేక పోతున్నందుకు సారి చెప్పారు.నల్ల మల అటవీ ప్రాంతాలలో జరుగుతున్న సపారి ప్రయాణం లోను,అడవుల సంరక్షణ లోని స్థానిక గిరిజనులకు ఉపాధి కల్పిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. విశాలాంధ్ర సంపాదకులు రామారావు మాట్లాడుతూ విలేకరి అనేవారు సమాజంలోని సమస్యలను ప్రజల జీవనస్థితిగతులను వారి వారి క్షేత్రస్థాయిలో తెలుసుకొని వాటిని ఆకలింపు చేసుకొని వాటిని తమ పత్రికల ద్వారా వెలుగులోకి తెచ్చి ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని విలేకరులకు సూచించారు. దిశ దినపత్రిక సంపాదకులు మార్కండేయ




మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నెరవేగంగా దూసుకుపోతున్న సోషల్ మీడియా వ్యవస్థ వలన ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా అనేక ఆర్థిక ఒడిదుడుకులను ఎదుర్కొంటుందని అన్నారు. అయితే నిబద్ధత నిక్కచ్చి వాస్తవికత, అనుభవం లేని సోషల్ మీడియా వార్త పరుల నుండి కొన్ని అసభ్యకర ఏకపక్ష విషయాలు ప్రజలకు చేరువ అవుతుండడం వలన సమాజంలో కొన్ని ఒడిదుడుకులు ఇబ్బంది ఇతర సంఘటనలు ఎదురవుతున్నాయని ఆయన అన్నారు. దిలీప్ రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాల గురించి విలేకరులకు తెలియజేస్తూ ఏ ప్రభుత్వ శాఖను నేను ఎక్కడినుంచైనా తగిన సమాచారంను నిక్కచ్చిగా జర్నలిస్టులు విలేకరులు సేకరించుకొని వాటి ద్వారా నిజా నిజాలను ప్రజలకు చేరువ చేయాలని ఆయన జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు. రెండు రోజుల ఈ శిక్షణా తరగతులకు నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని అత్యంత కల్వకుర్తి నాగర్ కర్నూల్ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని దాదాపు 200 మంది విలేకరులు మొదటి రోజు తిన తరగతి లకు ఉపస్థితి అయ్యారు.



# సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట

## దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని ప్రభాకర్ రావుకు సూచన

తెలంగాణలో తీవ్ర సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారి, రాష్ట్ర ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టులో ఈరోజు స్వల్ప ఊరట లభించింది. ఈ కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న ఆయన దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం, ఆయనకు తాత్కాలికంగా ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. మూడు రోజుల్లోగా ప్రభాకర్ రావు భారతదేశానికి తిరిగి రావాలని, ఇక్కడికి వచ్చిన తర్వాత దర్యాప్తునకు సంపూర్ణంగా సహకరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా, ప్రభాకర్ రావు భారత్ తిరిగి వచ్చేందుకు వీలుగా ఆయన పాస్‌పోర్ట్‌ను కూడా మంజూరు చేయాలని ఆదేశించింది. ప్రస్తుతం ఆయనపై ఎలాంటి కఠినమైన చర్యలు చేపట్టవద్దని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. మూడు రోజుల్లో ఇండియాకు రావాలని ప్రభాకర్ రావును ఆదేశించింది.

# తైక్వాండో పోటీలలో కొల్లాపూర్ విద్యార్థుల ప్రతిభ... రాష్ట్రస్థాయికి ఎంపిక.




**కొల్లాపూర్, మే 29. ( ఈరోజు తెలంగాణ ప్రతినిధి)** 28వ తేదీన అశ్విన్ అకాడమీ గ్రౌండ్ లో నిర్వహించినటువంటి తైక్వాండో పోటీలలో కొల్లాపూర్ తైక్వాండో కింగ్స్ క్లబ్ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి గోల్డ్,సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించారని కోచ్ చెనమోని భాస్కర్ యాదవ్ తెలిపారు. సబ్ జూనియర్ విభాగం లో అండర్ 16,18, 23, 33, 77 కేజీల విభాగాలలో తేజన్ష్ యాదవ్, రమ్య, పాండు, అజిత్, నక్షత్ర, రోహిత్ పాండ్యా లు గోల్డ్ మెడల్స్, వర్షిత్ యాదవ్, అఖిల్, నాగరాజు, సిల్వర్ మెడల్స్, అభితేజ్, చరణ్ తేజ్, సాత్విక్,శ్రీనాథ్, లు బ్రాంజ్ మెడల్స్ సాధించి నట్లు ఆయన తెలియజేశారు. గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు మే 31, జూన్1తేదీలలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో నాగర్ కర్నూల్ జిల్లా తరుపున ప్రతినిత్యం వహించనున్నారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను టైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీహరి మాస్టర్,నాగర్ కర్నూల్ జిల్లా సెక్రెటరీ శేఖర్, వైస్ ప్రెసిడెంట్ చెనమెని భాస్కర్ యాదవ్, మాస్టర్ శరభంద రాజ్, కోచ్ లు శివ యాదవ్, ఉపేందర్, రవీందర్, లక్ష్మణ్ గౌడ్, మల్లేష్ యాదవ్ పీటి రవి, తల్లిదండ్రులు అభినందించారు.

# జై హిందు యాత్ర. తరలి వెళ్లిన కూకట్పల్లి కాంగ్రెస్ కార్యకర్తలు కార్యకర్తలు



**కూకట్పల్లి. ఈరోజు తెలంగాణ. మే 29** ఎఐసిసి ఆదేశాల మేరకు జైహింద్ యాత్ర టిపిసిసి ఆధ్వర్యంలో గురువారం బాచుపల్లి లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులతోపాటు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గారు, మరియు మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ బండి రమేష్ గారి ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ గా తరలి వెళ్లి సభ విజయవంతం కావడానికి తమ వంతు కృషి చేశారు. బాచుపల్లి పిఎన్ఆర్ కాలేజీ నుంచి సభాస్థలి వరకు రమేష్ గారు ముందుండి కార్యకర్తలను నడిపించారు. సభ విజయవంతం కావడంతో కూకట్పల్లి పార్టీ కార్యకర్తలను నాయకులను ఆయన అభినందించారు.

# హలో మాదిగ చలో వరంగల్...



**గన్నేరువరం, ఈరోజు తెలంగాణ.మే 29 :** మంద కృష్ణ మాదిగకు స్వాగతం పలికేందుకు భారీగా తరలిరావాలి.ఈ నెల 31 న హలో మాదిగ చలో వరంగల్ కార్యక్రమానికి మండల మాదిగలు భారీగా తరలి రావాలని ఎమ్మార్పి ఎస్ మండల అధ్యక్షులు రేపాక బాబు గురువారం ప్రకటన లో కోరారు. ఎమ్మార్ పి ఎస్ వ్యవస్థపాక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఢిల్లీలో పద్మశ్రీ అవార్డు రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకోని వస్తున్న నేపథ్యంలో వరంగల్ రైల్వే స్టేషన్ లో ఘన స్వాగతం పలికేందుకు మాదిగ, ఉపకులాలు,అనుబంధ సంఘాల నాయకులు కలిసి భారీగా వరంగల్ కు తరలిరావాలని కోరుతూ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమలో మండల ఉపాధ్యక్షులు కళ్ళేపెల్లి సురేష్,వేధిర రాజకుమార్,టౌన్ ఉపాధ్యక్షలు చిలుముల లక్ష్మణ్,%మీగ్రా% మండల అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్,మండల డప్పు కళాకారుల అధ్యక్షులు వేధిర రాజయ్య,మాజీ సర్పంచ్ కవ్వంపెల్లి రాజయ్య, రామంచ ఇదయ్య,వేధిర పర్శరాములు,రామంచ లింగయ్య,కళ్ళేపెల్లి భూమయ్య,కవ్వంపెల్లి రవీందర్,అంజి తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్‌కు ఇండియన్ సిమ్ కార్డులు పంపిన వ్యక్తి అరెస్ట్

పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ) తరపున గూఢచర్యం చేస్తున్నారనే ఆరోపణలపై రాజస్థాన్‌లోని భరత్‌పూర్ జిల్లాకు చెందిన కాసిం అనే వ్యక్తిని ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం గురువారం అరెస్టు చేసింది. కాసింను రాజస్థాన్‌లోని మేవాట్‌లోని డీగ్ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం అతడు పోలీసు రిమాండ్‌లో ఉన్నాడు.అధికారులు చెప్పిన వివరాల ప్రకారం... కాసిం రెండుసార్లు పాకిస్థాన్‌ను సందర్శించాడు. ఒకసారి 2024 ఆగస్టులో, అలాగే మళ్లీ 2025 మార్చిలో పాక్ వెళ్లాడు. మొత్తం 90 రోజులు అక్కడే ఉన్నాడు. ఈ సందర్శనల సమయంలో అతను ఐఎస్ఐ హ్యాండ్లర్లు, సీనియర్ ఆపరేటివ్‌ల వద్ద గూఢచర్య శిక్షణ పొందాడు.దర్యాప్తులో కాసిం భారత సిమ్ కార్డులను పాకిస్థాన్‌కు పంపుతున్నాడని, ఆ తర్వాత పాక్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్ (%గా×గా%) భారతీయులను వాట్సాప్ ద్వారా సంప్రదించి సున్నితమైన సైనిక, ప్రభుత్వానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించేవారని తేలింది.అలాగే కాసిం భారత్‌లో అనేక మందిని తీవ్రవాదం వైపు మళ్లించాడని కూడా ఆరోపణలు ఉన్నాయి. అతనికి విస్తృతమైన నెట్‌వర్క్ ఉందని అధికారులు విశ్వసిస్తున్నారు. త్వరలో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉంది. ఇక, అతని సోదరుడు ఐఎస్ఐ ఏజెంట్. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నాడు.భారత ఆర్మీకి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోవడం కోసం పాక్ ఇంటెలిజెన్స్ భారతీయ మొబైల్ నంబర్‌లను అనుమానాస్పదంగా ఉపయోగిస్తున్నాయని 2024 సెప్టెంబర్‌లో అధికారులు హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పుడు కాసిం అరెస్ట్ జరిగింది. అతని చర్యలు జాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పును కలిగిస్తున్నాయని, ఈ నెట్‌వర్క్‌ను వెలికితీయడం నిఘా సంస్థలకు అత్యంత ప్రాధాన్యత గల ఆపరేషన్ అని ఢిల్లీ పోలీసులు కూడా పేర్కొన్నారు.

ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..
శుక్రవారం 30 మే 2025

# తపస్సు చేయడం వల్ల కలిగే ఫలితమేంటి?



పూర్వకాలంలో ఋషులు ఎక్కువకాలం ధ్యానంలోనే గడిపేవారు. అంటే తపస్సు చేస్తుండేవారు. ప్రపంచంతో ఎటువంటి సంబంధం లేకుండా ప్రశాంత వాతావరణంలో కూర్చొని, దేవుడి నామాన్ని స్మరిస్తూ నిరంతర ధ్యానంలోనే వుండేవారు. ఇంతకీ ఈ తపస్సు వల్ల కలిగే లాభం ఏంటి? అని ప్రతిఒక్కరికి సందేహం రాక తప్పదు. ఏదో ఓ మంత్రాన్ని ఉపాసిస్తూ, నిరంతర ధ్యానంలో వుండడమే తపస్సు అనుకోవడం చాలా పొరపాటు. తపస్సు అంటే 'తపన'. ఒక కార్యసాధన కోసం అనుక్షణం తపించడమే 'తపస్సు. అలా తపించడం వల్ల కచ్చితంగా ప్రయోజనం వుంటుంది. ఎందుకంటే.. మనస్సంకల్పానికి ఉన్న శక్తి, బలము ఈ సృష్టిలోనికి లేదు. ఇందుకు ఉదాహరణగా.. ఓ ఆయుధాన్ని చాలాకాలం వాడకుండా ఓ మూల పడేస్తే, అది తుప్పుపట్టి పనికిరాకుండా పోతుంది.

కానీ దాన్ని నిరంతరం వాడుతూంటే పదునుదేలి.. దాని పనితనాన్ని చూపిస్తుంది. అలాగే మనస్సు కూడా. అయితే., ఇక్కడ అందరికి మరో సందేహం రావచ్చు. 'మనస్సు నిరంతరం ఏదో ఒక విషయం గురించి ఆలోచిస్తూనే ఉంటుంది కదా! మరి తపస్సు ఎలా అవుతుంది' అని ప్రశ్న మదిలో కచ్చితంగా పుట్టుకొస్తుంది. అప్పుడు ఓ విషయాన్ని గ్రహించాల్సి వుంటుంది. ఆలోచించడం వేరు, ఆరాటపడడం వేరు. ఏదో ఒక విషయం గురించి ఆలోచించడాన్ని.., ఆరాటపడడం అనరు.

చంచలమైన మనస్సును నియంత్రించి, ఒక నిర్దిష్ఠమైన లక్ష్యాన్ని దానికి నిర్దేశించి., ఆ దిశగా మనసును మళ్ళించడానికి పడే ఆరాటాన్నే.. 'తపస్సు' అంటారు. అది మంచి అయితే మంచి ఫలితాన్ని.., చెడు అయితే చెడు ఫలితాన్ని తప్పకుండా ఇస్తుంది. అందుచేతనే తపస్సు చేసే సాధకుడు మంచినే ఆశించి., విశ్వశాంతిని కాంక్షిస్తూ తపస్సు చేయాలి. అదే నిజమైన తపస్సు. ఇందుకు ప్రకృతి పరమైన ఆధారం కూడా వుంది. అదే.. సృష్టిలో అందమైన కీటకం 'సీతాకోకచిలుక'.

**తపస్సుకు ప్రకృతి పరమైన ఆధారం :**

సాధారణంగా ఒక ప్రాణి నుంచి అదే విధమైన ప్రాణి పుడుతుంది. కానీ.. సీతాకోకచిలుక పెట్టే గ్రుడ్ల నుంచి సీతాకోకచిలుకలు రాకపోగా గొంగళిపురుగులు వస్తాయి. అవి చూడడానికి చాలా అసహ్యంగా ఉంటాయి. ఆ దశలో అది రాళ్ళలో, రప్పల్లో, తిరుగుతూ... ఆకులు తింటూ కాలం గడుపుతుది. కొంత కాలం గడిచాక తన జీవితం మీద రోత కలిగి... ఆహార, విహారాలు త్యజించి, ఎవ్వరికీ కనిపించని ప్రదేశనికి వెళ్లిపోయి., తన చుట్టూ ఓ గూడు నిర్మించుకుని, తపస్సమాధి స్థితిలోకి వెళ్లిపోతుంది. అలా కొంతకాలం గడిచాక, దాని తపస్సు ఫలించాక అది తన గూడు చీల్చుకుని బయటకు వస్తుంది. అప్పుడది గొంగళిపురుగులా కాకుండా అందమైన సీతాకోకచిలుకలా వస్తుంది. ఆకులు, అలములు తినకుండా. పూవుల్లో ఉండే మకరందాన్నే తాగుతుంది. ప్రకృతి ధర్మానికి కట్టుబడి గ్రుడ్లు పెట్టిన మరుక్షణం ఈ సంసార జగత్తులో చిక్కుకోక మరణిస్తుంది. అదీ తపస్సు ఇచ్చే ప్రతిఫలం. అలాగే తపస్సిద్ధి పొందిన మానవుడు ఈ సంసార లంపటంలో చిక్కుకోకుండా భగవన్నామామృత పానంతో తరిస్తాడు

# గుడిలో ప్రదక్షిణలు ఎందుకు చేస్తారు?




గుడికి వెళ్లిన ప్రతివారూ ప్రదక్షిణలు చేస్తారు. ప్రదక్షిణలు రెండు రకాలుగా చేస్తాం - ఒకటి ఆత్మ ప్రదక్షిణ అయితే, మరొకటి గర్భగుడి లేదా విగ్రహం చుట్టూ తిరుగుతూ ప్రదక్షిణ చేస్తాం. అయితే చాలామందికి ఇది ఒక జవాబు దొరకని అంతుచిక్కని ప్రశ్నగా మారవచ్చు. గుడిలో వున్న దేవుడికి నమస్కారం పెడుతూ మనస్సులో మనం ఏదైనా కోరిక కోరుకుంటాం. ఆయనకు నైవేద్యం కింద కొబ్బరికాయలు లేదా పువ్వులను సమర్పిస్తాం. అయితే దేవుడితో నేరుగా సంబంధం లేని మనకు ఈ ప్రదక్షిణలు చేయావలసిన ఏముందని కొంతమందికి సందేహం కలగవచ్చు. దీనికి జవాబుగా పండితులు ఈ విధంగా విశ్లేషిస్తారు. "మనకు కనిపించే సృష్టికి ఆతిథ్యమిస్తున్న భూమి తన చుట్టూ తాను ప్రదక్షిణలు చేస్తూ వుంటుంది. భూమి ఈ విధంగా ప్రదక్షిణలు చేయడం వల్ల తనకు శక్తి వస్తుందా లేక తన శక్తిని నిలబెట్టుకోవడం కోసం ప్రదక్షిణలు చేస్తోందా..? అనే విషయం పక్కన బెడితే, భూమి ప్రదక్షిణ చేయకుండా వుంటే మరుక్షణమే ఏమైనా జరగవచ్చు. సృష్టి మొత్తం నాశనం కావచ్చు. అదేవిధంగా సూర్యుని చుట్టూ భూమి ప్రదక్షిణం చేస్తోంది. ఫలితంగా జీవరాశి మనుగడకు సూర్యునినుంచి శక్తిని పొందుతోంది. ఈ విధంగా భూమి ఆత్మప్రదక్షిణలు చేస్తూ, సూర్యుని చుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. అలాగే భక్తులు కూడా ఆత్మప్రదక్షిణలు చేయటం, విగ్రహం చుట్టూ తిరగడం పైన చెప్పిన విషయాలే సూచికగా వుంటాయి. ఇలా భ్రమణం చేయడం వల్ల దేవును నుంచి అతీతమైన జ్ఞానశక్తిని పొందడమే గాక, మనస్సుకు - శరీరానికి కూడా మేలు చేస్తుంది. దీనిని గుర్తించబట్టే కొన్ని తరాల నుండి కేవలం హిందువులు మాత్రమే ఇలా ప్రదక్షిణలు చేసే ఆచారాన్ని పాటిస్తూ వచ్చారు.

**ఎన్నిసార్లు చేయాలి?**

ప్రదక్షిణలు ఎన్నిసార్లు చేయాలనే విషయంపై ఇంతవరకు ఎవ్వరూ ఖచ్చితమైన నిర్ణయం తీసుకోలేదు, చేయలేదు కూడా. కొందరు మూడుసార్లు చేయాలని చెబితే, మరికొందరేమో అయిదు లేదా పదకొండు సార్లు చేయాలని సూచిస్తారు. ఇక్కడ ఒక విషయాన్ని గమనిస్తే.. ఎన్ని ప్రదక్షిణలైనా కానీ అవి బేసిసంఖ్యలో మాత్రమే వుంటాయి. అంటే 3, 5, 11, ఇలా అన్నమాట! ఇలా ఎందుకు నిర్ణయించారనేది ఇంతవరకు జవాబు దొరకని ప్రశ్న! ఏ దేవుడి గుడికెళ్లే, ఆ గుడికి సంబంధించిన స్తోత్రం పఠిస్తూ ప్రదక్షిణలు చేయాలి. మనస్సు కేంద్రీకరించి ప్రదక్షిణ చేయడం చాలా ముఖ్యం! అలాగే స్తోత్రం మొత్తం తెలియాల్సిన అవసరం కూడా లేదు.

# త్రికరణశుద్ధిగా ఆలయానికి రావాలట.. లేకుంటే తేనెటీగలు తరిమేస్తాయట.. ఎక్కడుందా వింత ఆలయం..?



పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రాంతంలో ఆ ఆలయం విశేషాలకు పెట్టింది పేరు. శనివారం మాత్రమే ఆ ఆలయం తెరుస్తారు. ఈ ఆలయానికి ఎలా పడితే అలా రాకూడదట. శుచి, శుద్ధి లేకుండా వచ్చారో, అక్కడి తేనేటీగలు వెంటపడి మరీ తరుముతాయట.త్రికరణశుద్ధిగా ఆలయానికి రావాలట.. లేకుంటే తేనెటీగలు తరిమేస్తాయట.. ఎక్కడుందా వింత ఆలయం..?

%పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రాంతంలో ఆ ఆలయం విశేషాలకు పెట్టింది పేరు. శనివారం మాత్రమే ఆ ఆలయం తెరుస్తారు. ఈ ఆలయానికి ఎలా పడితే అలా రాకూడదట. శుచి, శుద్ధి లేకుండా వచ్చారో, అక్కడి తేనేటీగలు వెంటపడి మరీ తరుముతాయట. నల్లమల అటవీ ప్రాంతంలో ప్రకృతి అందాల నడుమ ఈ ఆలయం కొలువుతీరి ఉంటుంది. సుదూర ప్రాంతాల నుంచి ఈ ఆలయానికి భారీగా తరలివస్తుంటారు. ఈ ఆలయానికి ఆ ప్రాంతంలో ఎంతో ప్రత్యేకత ఉంది. ఈ ఆలయానికి వచ్చే భక్తులు శుద్ధిగా రాకపోతే ఆలయ ప్రాంగణంలో ఉండే తేనేటీగలు కుట్టి తరిమేస్తాయని భక్తులు ఇక్కడ ప్రగాఢంగా నమ్ముతారు. అంతేకాదు ఈ విషయం ఎన్నో మార్లు అక్కడ జరిగిందట. అందుకే భక్తులు ఈ ఆలయానికి వచ్చేటప్పుడు ఎంతో నిష్టగా, త్రికరణ శుద్ధిగా వచ్చి ఆ ఆలయాన్ని దర్శించుకుంటారు. ఇంతకు ఆ ఆలయం ఏంటో%ొ%. ఆ ఆలయంలో కొలువుతీరిన దేవుడు ఎవరో తెలుసుకోవాలంటే%ొ% ఈ కథనం చదివేయండి..!

ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలోని రాచర్ల మండలం జేపీ చెరువు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయం ప్రకృతి అందాలకు పెట్టింది పేరు. నల్లమల అటవీ ప్రాంతంలో ఉండే ఈ ఆలయానికి భక్తులు ప్రతి శనివారం భారీగా తరలి వస్తారు. ప్రకాశం జిల్లా నుంచే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి కూడా ఈ ఆలయానికి వస్తుంటారు. ఆలయ సమీపంలో ఉన్న నీటి గుండం ఈ ఆలయానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.

ఇక్కడ కొలువైన దేవుడిని సాక్షాత్తు శ్రీమహావిష్ణువు అవతారమని భక్తులు భావిస్తారు. శ్రీమహావిష్ణు రూపం ఇక్కడ శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి రూపంలో వెలసినట్లుగా ప్రజలు ప్రగాఢంగా నమ్ముతారు. స్వామివారిని దర్శించుకునేందుకు ప్రతి శనివారం భక్తులు భారీగా వస్తుంటారు. కానీ ఈ ఆలయానికి వచ్చే భక్తులు శుద్ధిగా లేకపోతే ఆలయ ప్రాంగణ పరిసర ప్రాంతాలలో ఉన్న తేనెటీగలు వారిని కుట్టి ఆలయ ఆవరణలో నుంచి తరిమేస్తాయని ఇక్కడికి వచ్చే భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. అంతేకాదు ఈ విషయం ఎన్నో సార్లు నిరూపితమైందని ఇక్కడికి వచ్చే భక్తులు చెబుతారు. తేనెటీగలు ముక్కుమ్మడిగా దాడి చేసేటప్పుడు గోవింద గోవింద అంటూ నామస్మరణ చేస్తే ఆ తేనెటీగలు కుట్టవని భక్తులు నమ్ముతారు. అలాగే తేనెటీగలు కుట్టే సమయంలో ఆలయ సమీపంలో ఉన్న నీటి గుండంలో దిగడం వల్ల కూడా తేనెటీగలు కుట్టవని భక్తులు చెబుతారు. ప్రతి వేసవికాలంలో ఇక్కడ శ్రీ నెమలి గుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. స్వామివారికి స్థానిక ప్రజాప్రతినిధులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. ముఖ్యంగా ఈ ఆలయంలో ప్రతి శనివారం ప్రత్యేక పూజలు జరుగుతాయి.ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ప్రతి శనివారం ఈ ఆలయం తెరచి ఉంటుంది. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో ఈ ఆలయం ఉండడంతో మిగతా రోజుల్లో భక్తులకు అధికారులు అనుమతి ఇవ్వరు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో వర్షాలు కురిసిన సమయంలో కూడా భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆలయ దర్శనానికి భక్తులకు అనుమతి ఉండదు. ఈ ఆలయానికి గిద్దలూరు నుంచి అంబవరం, వెలుపల్లి గ్రామాల మీదుగా జేపీ చెరువు గ్రామానికి చేరుకోవచ్చు. అంతేకాకుండా రాచర్ల మండలంలోని అన్నం పల్లె గ్రామం మీదుగా కూడా జేపీ చెరువు గ్రామానికి వెళ్ళవచ్చు. ప్రతి శనివారం భక్తులు ఆలయాన్ని దర్శించుకునేందుకు ఏపీఎస్ఆర్టీసీ సంస్థ ప్రత్యేక బస్సులు కూడా నడుపుతుంది.




**మేషం**

విందులు, వినోదాలకు దూరంగా ఉండటం మంచిది. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంది. మానసిక ఆందోళనతో ఉంటారు. కుటుంబంలో మార్పును కోరుకుంటారు. ప్రతి చిన్న విషయంలో ఆటంకాలు ఎదురవుతాయి. ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ అవసరం.

**వృషభం**

తోటివారితో విరోధం ఏర్పడకుండా జాగ్రత్త వహించడం మంచిది. వ్యాపార మూలకంగా ధననష్టం కలిగే అవకాశాలు ఉన్నాయి. వృధా ప్రయాణాలు ఎక్కువ చేస్తారు. కుటుంబ విషయాల్లో అనాసక్తితో ఉంటారు. స్త్రీలు విశ్రాంతి తీసుకోవడం అవసరం.

**మిథునం**

రుణప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉండకపోవడంతో మానసిక ఆందోళన చెందుతారు. స్త్రీలకు స్వల్ప అనారోగ్య బాధలు ఉంటాయి. బంధు, మిత్రులతో జాగ్రత్తగా ఉండటం మంచిది.

**కర్కాటకం**

కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంటుంది. వృధా ప్రయాణాలెక్కువ చేస్తారు. బంధు, మిత్రులతో కలహించుకోకుండా జాగ్రత్తగా ఉండటం మంచిది. వృత్తి, ఉద్యోగరంగాల్లో సహనంవహించక తప్పదు.

**సింహం**

నూతన వ్యక్తులను నమ్మి మోసపోరాదు. సంఘంలో అప్రతిష్ఠ రాకుండా జాగ్రత్తపడటం మంచిది. ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఎదురవడంతో ఇబ్బంది పడతారు. దైవదర్శనానికి ప్రయత్నిస్తారు. రుణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. సోదర వైరం కలిగే అవకాశం ఉంటుంది.

**కన్య**

స్థిరాస్తులకు సంబంధించిన విషయాల్లో సమయస్ఫూర్తి అవసరం. నిరుత్సాహంగా కాలం గడుస్తుంది. అపకీర్తి వచ్చే అవకాశం ఉంటుంది. ఇతరులకు అపకారం కలిగించే పనులకు దూరంగా ఉండటం మంచిది. పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తే అనారోగ్య బాధలు ఉండవు.

**తుల**

ప్రయత్నం మేరకు స్వల్ప లాభం ఉంటుంది. వృధా ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు. వ్యాపార రంగంలో లాభాలు ఉంటాయి. రుణప్రయత్నాలు చేయవలసి వస్తుంది. నూతన కార్యాలకు శ్రీకారం చుడతారు. బంధు, మిత్రుల సహకారం ఆలస్యంగా లభిస్తుంది.

**వృశ్చికం**

వృత్తిరీత్యా అనుకూల స్థానచలనం ఉంటుంది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతారు. పోట్లాటలకు దూరంగా ఉండటం మంచిది. అనారోగ్య బాధలను అధిగమించడానికి ఔషధసేవ తప్పదు. స్థిరాస్తులకు సంబంధించిన విషయాల్లో తొందరపాటు పనికిరాదు.

**ధనుస్సు**

కుటుంబమంతా సంతోషంగా ఉంటారు. గతంలో వాయిదావేసిన పనులన్నీ పూర్తిచేసుకుంటారు. సంపూర్ణ ఆరోగ్యం ఏర్పడుతుంది. స్థిరనివాసం ఉంటుంది. వ్యవసాయ మూలకంగా లాభాలను పొందుతారు. ప్రయత్న కార్యాలన్నీ ఫలిస్తాయి. సూక్ష్మ విషయాలను గ్రహిస్తారు.

**మకరం**

కోరుకునేది ఒకటైతే జరిగేది మరొకటవుతుంది. అనారోగ్య బాధలు స్వల్పంగా ఉన్నాయి. వేళ ప్రకారం భుజించడానికి ప్రాధాన్యమిస్తారు. చంచలంవల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. మనోనిగ్రహానికి ప్రయత్నించాలి. పిల్లలపట్ల ఏమాత్రం అశ్రద్ధ పనికిరాదు.

**కుంభం**

కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. సహనంవహించడం అన్నివిధాలా మేలు. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్తపడటం మంచిది. అనవసర ధనవ్యయంతో రుణప్రయత్నాలు చేయాల్సి వస్తుంది. అనారోగ్య బాధలకు ఔషధసేవ అవసరం.

**మీనం**

కుటుంబంలో చిన్నచిన్న గొడవలు వచ్చే అవకాశం ఉంది. పరిస్థితిని మీ అదుపులో ఉంచుకోండి. ప్రయాణాల్లో అప్రమత్తత అవసరం. ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి రుణప్రయత్నాలు చేస్తారు. బంధు, మిత్రుల సహాయ సహకారాలు ఆలస్యంగా లభిస్తాయి.

## ఎడిటోరియల్

# పంటల బీమాతో రైతుకు ధీమా

సాగుకు సకల కోటి కష్టాలు అన్నట్టు పొలం దున్ని విత్తనం విత్తినప్పటి నుండి కోత కోసి అమ్మేవరకు అన్నదాత అనునిత్యం ఏదో ఒక సమస్యను ఎదుర్కొవాల్సి వస్తున్నది. అందులో ప్రధానంగా ప్రకృతి వైపరీత్యాలు గురించి చెప్పాల్సిన అవసరం లేదు. మన దేశంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు ఏర్పడి అనేక సార్లు పంటలు నష్టానికి గురై రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలు ప్రతి సంవత్సరం పునరావృతం అవ్వడం వల్ల రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. మన రాష్ట్రంలో గత కొన్ని నెలల వ్యవధిలోనే అకాల వర్షాల కారణంగా లక్షల ఎకరాలలో వరి, మామిడి వంటి చేతికి వచ్చిన పంటలు దెబ్బతిని రైతులకు తీవ్రమైన ఆర్థిక నష్టానికి కారణమయ్యాయి. భారతదేశంలో 61% రైతాంగం నికర సాగు విస్తీర్ణంలో సుమారుగా 55% వర్షాధార పంటలు పండిస్తున్నారు.అందువల్ల వర్షాధార వ్యవసాయం దేశ ఆర్థిక వ్యవస్థ, ఆహార భద్రతకు కీలకమైనది. ప్రస్తుతం ఇది మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో దాదాపు 40% వాటా కలిగి ఉంది. వర్షాధార పంటలకు ప్రకృతి వైపరీత్యాల వల్ల తీవ్ర నష్టం కలుగుతున్నది. ఈ తరుణంలో ప్రకృతి వైపరీత్యాల నుండి రైతులను రక్షించడం, తదుపరి సీజన్‌కు వారి రుణ అర్హతను నిర్ధారించడం, వ్యవసాయ ఉత్పత్తి, మార్కెటింగ్ వ్యవస్థలో ప్రమాదం, దుర్బలత్వ సమస్యలను ఎదుర్కోవడానికి బహుళ విధానాలను అవలంబించాలి. అందులో పంట బీమా ప్రధానమైనది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యవసాయ బీమాకు తక్కువ డిమాండ్ ఉన్న అంశం. ఎందుకంటే ప్రీమియంలు ప్రతి సంవత్సరం వసూలు చేయబడతాయి. కానీ నష్టపరిహారాలు చాలా అరుదుగా ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు మాత్రమే చెల్లించబడతాయి అన్నది సాధారణ రైతు భావన.ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు కొన్ని దశాబ్దాలకు పూర్వం నుంచి బీమా పథకాలను అమలు చేస్తున్నాయి. వాటిలో ద్రాక్ష రైతులకు వడగళ్ల బీమా రూపంలో మొదటి పంట బీమా కార్యక్రమం 1820లలో ఫ్రాన్స్, జర్మనీ లాంటి దేశాలలో ప్రారంభించబడ్డాయి. 1883లో అమెరికాలో పొగాకు పంట కోసం ప్రారంభమైంది. అదే విధంగా, అమెరికాలో మొట్టమొదటి బహుళ -ప్రమాద పంట బీమా (ఎంపిసిఐ) 1939లో ఫెడరల్ క్రాప్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఏర్పాటుతో ప్రారంభమైంది. మన దేశంలో ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ళు, పంటల పాక్షిక లేదా పూర్తి వైఫల్యానికి దారితీసే వ్యాధులు వంటి వివిధ ప్రమాదాల నుండి వ్యవసాయ సమాజాన్ని బీమా చేయడానికి భారత ప్రభుత్వం గత మూడు దశాబ్దాలుగా అనేక పంట బీమా పథకాలను ప్రవేశపెట్టింది. అందులో 1985లో ప్రారంభించబడిన సమగ్ర పంట బీమా పథకం (సిసిఐఎస్), దేశవ్యాప్తంగా మొట్టమొదటి పథకం. 1999లో సిసిఐఎస్ స్థానంలో జాతీయ వ్యవసాయ బీమా పథకం (ఎన్ఎఐఎస్) ప్రవేశపెట్టారు.అదే విధంగా, తీవ్రమైన వాతావరణ పరిస్థితుల నుండి రైతులకు కలిగే నష్టాలను తగ్గించడం కోసం 2007 నుండి వాతావరణ ఆధారిత పంట భీమా పథకాన్ని (డబ్లుబిసిఐఎస్) ప్రారంభించారు. ఆ తర్వాత సవరించిన జాతీయ వ్యవసాయ బీమా పథకం (ఎంఎన్ఎఐఎస్) తీసుకొచ్చారు. 2013- 14లో ఎంఎన్ఎఐఎస్, డబ్లుబిసిఐఎస్‌లను విలీనంచేసి జాతీయ పంట బీమా కార్యక్రమాన్ని (ఎన్‌సిఐపి), ఎన్ఎఐఎస్ స్థానంలో ప్రవేశపెట్టి 2015- 16 వరకు కొనసాగించారు. 2016లో, ఎన్ఎఐఎస్, ఎన్‌సిఐపిల స్థానంలో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పిఎంఎఫ్‌బివై), పునర్నిర్మించిన వాతావరణ ఆధారిత పంట బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రస్తుతం అనేక రాష్ట్రాలలో కొనసాగుతున్నది.భారతదేశ జాతీయ పంటల బీమా పథకం అయిన ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన పథకం, రైతుల దరఖాస్తుల సంఖ్య పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద పంటల బీమా పథకం. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన %డ% పునర్నిర్మించిన వాతావరణ ఆధారిత బీమా పథకం (ఆర్‌డబ్లుబిసిఐఎస్) 2016 -17 నుండి 2023 -24 వరకు కలిపి దేశం మొత్తం రైతు దరఖాస్తులు 63.19 కోట్లు కాగా, బీమా చేయబడిన ప్రాంతం 42.21 కోట్ల హెక్టార్లలో బీమా మొత్తం రూ. 17,29,395 కోట్లు. రాష్ట్రంలో 2022- 23లో మొత్తం రైతు దరఖాస్తులు 36.36 లక్షలు కాగా, బీమా చేయబడిన ప్రాంతం 37.83 లక్షల హెక్టార్లు, చెల్లించిన బీమా మొత్తం రూ. 25,529.70 కోట్లు. వ్యవసాయ పంటల బీమా పథకాల పనితీరు మీద భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక- 2017 ప్రకారం మన దేశంలో అమలవుతున్న పంట బీమా పథకాల అమలులో అనేక సమస్యలను ఎదురవుతున్నాయి. అందులో ప్రధానంగా పంటల దిగుబడిపై పంట కోత డేటా, పంట బీమా పథకాల మార్గదర్శకాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు నోటిఫైడ్ ప్రాంతాలలోని అన్ని నోటిఫైడ్ పంటలకు పంట దిగుబడిని అంచనా వేయడానికి అవసరమైన సంఖ్యలో పంట కోత ప్రయోగాలను (సిసిఇ) ప్లాన్ చేసి నిర్వహించాలి.అయితే అవసరమైన దానికంటే తక్కువ పంట కోత ప్రయోగాలను (సిసిఇ) నిర్వచించబడుతున్నాయి. అదే విధంగా, ఒకే భూమిపై బహుళ రుణాలు పొందడం, రైతులు పంటల బీమా ప్రీమియం అధికంగా వున్నాయని భావిస్తున్నారు. క్లెయిమ్ పరిష్కారంలో జాప్యం వంటి అనేక సవాళ్లుగా కొనసాగుతున్నాయి. అంతేకాకుండా, పథకం బీమా చేయబడిన ప్రాంతం విత్తిన విస్తీర్ణం కంటే ఎక్కువగా ఉంటుంది. వ్యవసాయ ఉత్పత్తి, పంట నష్టం, వాతావరణ సమాచారం, పంట ప్రమాద దుర్బలత్వ సూచిక, వాతావరణ ఆధారిత పంట బీమా నమూనాలను అనుసంధానించడం వల్ల అర్హులైన వారందరికీ సరైన సమయంలో పంట బీమాను అందించవచ్చు. అందుకుగాను ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనలో ఉపగ్రహ చిత్రాలు, డ్రోన్లు, మానవరహిత వైమానిక వాహనం, రిమోట్ సెన్సింగ్ వంటి మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సకాలంలో, పారదర్శకంగా నష్టం అంచనా వేయడంతోపాటు ఆమోదయోగ్యమైన క్లెయిమ్‌లను సకాలంలో పరిష్కారం కోసం వైఇఎస్‌టిఇసిహెచ్ (టెక్నాలజీ ఆధారిత దిగుబడి అంచనా వ్యవస్థ) 2023 నుండి ప్రవేశపెట్టబడింది.

# నేతల మాటలు.. రగిలిన మంటలు



%బాధ్యతాయుతమైన వ్యక్తులు మాట్లాడే మాటలు, వ్యవహార శైలి సమాజంలో సామాన్య ప్రజానీకానికి ఆదర్శంగా ఉండాలి. రాజ్యాంగబద్ధమైన పదవులలో ఉన్న ఎంఎల్ఎలు, ఎంపిలు, మంత్రులు జాతి గౌరవాన్ని, దేశ సమగ్రతను పెంపొందించే విధం గా మాట్లాడాలి. దురదృష్టవశాత్తు నేడు దేశంలో ప్రజాప్రతినిధులు మాట్లాడే భాష రోజుకురోజుకూ దిగజారిపోతోంది. జాతి ఐక్యతకు పాటుపడుతామని ప్రమాణం చేసిన వారే జాతి సమగ్రతకు హాని కలిగించేలా మాట్లాడుతున్నారు. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొని సైనికుల త్యాగాలను, సామర్థ్యాన్ని కీర్తిస్తూ వారికి అండగా ఉండాల్సిన రాజకీయ నాయకత్వం సైనికులను అవమానకరపు మాటలతో వేధిస్తోంది. కులాలను, మతాలను సైన్యానికి ఆపాదిస్తూ దిగజారుడు మాటలతో దేశపరువును మంటగలుపుతున్నారు. వారానికో ఎపిసోడ్ మాదిరిగా ప్రజా ప్రతినిధులు చేస్తోన్న అడ్డగోలు, రోత వ్యాఖ్యలతో ప్రజలు దిగ్భ్రాంతికి లోనవుతున్నారు. సైన్యాధికారిణి కల్నల్ సోఫియా ఖురేషిపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి విజయ్ షా నిసిగ్గుగా చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా దేశప్రతిష్టను దిగజార్చాయి. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి మీడియాకు వివరాలు అందించిన కల్నల్ సోఫియా ఖురేషికి మతాన్ని ఆపాదిస్తూ ఉగ్రవాదుల సోదరిగా వర్ణించి దేశగౌరవానికి తలవంపులు తెచ్చాడు. మంత్రి విద్వేషపు మాటలపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు ప్రవర్తించింది. చివరకు ఆ రాష్ట్ర హైకోర్టు మంత్రి వ్యాఖ్యలను సుమోటాగా తీసుకుని కేసు పెట్టమని ఆజ్ఞాపించటంతో అతని నోటిదూల తీవ్రత తెలుస్తోంది. హైకోర్టు కేసు నుంచి విముక్తి కోసం విజయ్ షా సుప్రీం కోర్టు మెట్లెక్కితే క్షమాపణలు చెప్పమని ఆజ్ఞాపించింది.విజయ్ షా క్షమాపణ చెప్పిన విధానాన్ని కూడా సుప్రీం కోర్టు ఆక్షేపించింది. మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పడానికి అభ్యంతరం ఏంటని నిలదీసింది. ముగ్గురు సభ్యులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయమని మధ్యప్రదేశ్ డిజిపిని ఆదేశించడంతో సిట్ ఏర్పాటు కాబడి మంత్రి వ్యాఖ్యలపై దర్యాప్తు చేస్తోంది. మంత్రి నోటి దురుసుతనంపై దేశంలోని వివిధ వర్గాల ప్రజలు, మేధావులు నిరసనను వ్యక్తం చేసినప్పటికీ మధ్యప్రదేశ్ ప్రభుత్వం అతనిని మంత్రివర్గం నుంచి తప్పించే ప్రయత్నం చేయలేదు. సుప్రీం కోర్టు ఈ వ్యవహారంలో పలు దఫాలుగా విజయ్ షా వ్యాఖ్యలపై అసహనాన్ని, ఆగ్రహాన్ని వ్యక్తం చేసినప్పటికీ భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం అతనిపై ఏ చర్యా తీసుకోకపోవడం దేశప్రజలను కలవరపెడుతోంది. ఉత్తరప్రదేశ్ సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు మాజీ ఎంపి రామ్ గోపాల్ యాదవ్ బిజెపి నాయకులకు తానేమి తక్కువ కాదన్నట్లు అవాకులు, చవాకులు పేలాడు. సైనికాధికారులకు కులం, మతం అంటగడుతూ విద్వేషాన్ని రాజేశాడు.

కల్నల్ సోఫియా ఖురేషిని మత ప్రాతిపదికపై బిజెపి మంత్రి విమర్శలు చేశాడని తను పనికిమాలిన వ్యాఖ్యలు చేశాడు. కల్నల్ సోఫియా ఖురేషి తోపాటు మీడియా బ్రీఫింగ్‌లో పాల్గొన్న వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, వైమానిక దాడులను వివరించిన ఎయిర్ మార్షల్ ఎకె భారతి కులాలను ఎంచి అనుచితంగా మాట్లాడాడు. రాజకీయ నాయకులు ఓటు బ్యాంకును స్థిరం చేసుకోవడానికి దేశంలో కుల, మత, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడం పరిపాటి. దేశ రక్షణకోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడి పనిచేసే సైనికుల మధ్య కులాల అడ్డుగోడలు కట్టడం సరైంది కాదనే ఇంగిత జ్ఞానం కూడా అతనికి లేకపోయింది. రేయింబవళ్లు కంటిమీద కునుకు లేకుండా సరిహద్దులో కాపలాకాస్తున్న సైన్యానికి కులాల, మతాల ముసుగు తొడగడంతో పొరుగు దేశాల ముందు దేశం పరువు మసకబారింది.మధ్యప్రదేశ్ మంత్రి మాట్లాడిన మాటల మంటలు చల్లారక ముందే ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జగదీష్ దేవ్డా ప్రజలపై, సైన్యంపై విషం చిమ్మాడు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు ప్రజలు, సైన్యం ప్రధాని మోడీ కాళ్లకు మొక్కాలని అవమానించే రీతిలో మాట్లాడాడు. వాస్తవానికి ఇతరులకు గౌరవ మర్యాదలు ఇవ్వడంలో మోడీ ఎప్పుడు ముందుంటారు. ప్రధాని తనను కలవడానికి వచ్చే ప్రతిభావంతుల కాళ్లకు నమస్కారం చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. మోడీకి ఇటువంటి నేపథ్యం ఉన్న పరిస్థితులలో దేశ ప్రజలు, సైన్యం ప్రధాని కాళ్లు మొక్కాలని ఉప ముఖ్యమంత్రి చెప్పడంలో ఔచిత్యం ఏమిటో తెలియడం లేదు. సైనికులు తమ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి తెలియజేసినందుకు కాళ్లు మొక్కాల్సి ఉండేనా? సైన్యం ధైర్యసాహసాలతో ఉగ్రవాద స్థావరాలు నేలమట్టం చేసి పాకిస్తాన్‌ను కాళ్ళబేరానికి తీసుకొచ్చినందుకు సాగిలపడాలా? ప్రధానమంత్రి తీసుకునే నిర్ణయానికి ప్రజలు, ప్రతిపక్షాలు మద్దతు ఇచ్చి ఐక్యంగా నిలబడినందుకా? మొదలగు ప్రశ్నలకు కమలనాథుల నుంచి సమాధానం ఆశించడం వృథా ప్రయాసే అవుతుంది.దేశవ్యాప్తంగ ఓ వైపు పాకిస్తాన్ కుతంత్రాలను ప్రపంచానికి చాటిచెప్పేందుకు దౌత్యప్రచారానికి కమిటీలను నియమిస్తున్న కేంద్ర ప్రభుత్వం, మరోవైపు దేశంలోపల సైన్యంపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న తమ నాయకులను అదుపులో పెట్టలేకపోవడం విస్మయం కలిగిస్తోంది. దేశంలో పహల్గాం ఉగ్రదాడి, అనంతరం జరిగిన ఆపరేషన్ సిందూర్ పరిస్థితులపై బిజెపి నాయకులు మాట్లాడే మాటలకు అడ్డూ అదుపు లేకుండాపోతోంది. తాజాగా హర్యానా బిజెపి రాజ్యసభ సభ్యుడు రామచందర్ జంగ్రా ఉగ్రదాడిలో భర్తల ప్రాణాలు కోల్పోయిన మహిళలపై నోరు పారేసుకున్నాడు. భర్తలను కోల్పోయిన మహిళలకు స్ఫూర్తి, విరోచిత లక్షణాలు లేవని ఉగ్రవాదులను వేడుకునే బదులు తిరగబడాల్సిందని నాలుకకు పని చెప్పాడు. విచక్షణా రహితంగా కాల్పులు జరుపుతున్న ఉగ్రమూకలపై నిస్సహాయులైన మహిళలు ఏ రకంగా పోరాటం చేస్తారో అతని మేధస్సుకే తెలియాలి. గతంలో జాతిపిత మహాత్మా గాంధీని హత్య చేసిన నాథూరామ్ గాడ్సేను దేశభక్తుడిగా పార్లమెంటు సాక్షిగా బిజెపి ఎంపి ప్రజ్ఞా సింగ్ ఠాకూర్ కీర్తించింది. రూ. 100 కోసం రైతు చట్టాల వ్యతిరేక నిరసన దీక్షలో మహిళా రైతులు కూర్చున్నారని ఎంపి కంగనా రనౌత్ ఎగతాళి చేసింది.జాతిపితపై, రైతులపై చేసిన విషపూరిత వ్యాఖ్యలకు గాను ప్రజ్ఞా సింగ్ ఠాకూర్, కంగనా రనౌత్ పై బిజెపి ఆనాడే కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుని ఉంటే నేడు ప్రజలు, సైనికులు, వితంతువులపై అవమానకర, విద్వేష మాటలు వచ్చి ఉండేవి కావు. కొంతమంది ప్రజాప్రతినిధులు ప్రధాన వార్తా స్రవంతిలో ఉండటానికి ఆలోచన రహితంగా ఏదిపడితే అది మాట్లాడటం, తరువాత క్షమాపణలు చెప్పటం, వ్యాఖ్యలను మీడియా వక్రీకరించిందని బుకాయించటం అలవాటైపోయింది. ఢిల్లీలో జరిగిన ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల సిఎంలు, డిప్యూటీ సిఎంల మీటింగ్‌లో కీలకమైన అంశాలపై మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలని, నోరు జారొద్దని సుతి మెత్తగా మోడీ చేసిన హెచ్చరిక ఏమాత్రం పని చేస్తుందో వేచి చూడాలి. దేశఐక్యత, సంస్కృతి సంప్రదాయాలు, గౌరవ మర్యాదలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పే బిజెపి తమ నాయకులు ఇష్టాను రీతిగా మాట్లాడే మాటలను అదుపు చేయనట్లయితే ప్రజల విశ్వాసాన్ని కోల్పోక తప్పదు.

# ముందస్తు రుతుపవనాలు మేలేనా?



నైరుతి పవనాలు వేగంగా ప్రవేశించడం ఈ ఏడాది సాధారణం కన్నా ఎక్కువగానే వర్షపాతం ఉంటుందని, వ్యవసాయ రంగానికి అధిక ప్రయోజనం కలుగుతుందని ఆశిస్తున్నారు. అయితే వ్యవసాయ దిగుబడులు ఒక్క రుతుపవనాలపైనే కాకుండా అనేక అంశాలపై ఆధారపడి ఉంటున్నాయి. వాతావరణ పోకడలో మార్పులు సుదీర్ఘకాల సవాళ్లకు దారితీయవచ్చు. అయితే ఈ సందర్భంగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజా నెలవారీ బులెటిన్‌లో వెలువడిన పరిశోధన నివేదిక వాతావరణ క్రమ రాహిత్యాలు సాధారణ స్థాయిల నుంచి వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో ఎలా విచలనం కలిగిస్తాయో వెల్లడించింది. వ్యవసాయ ఉత్పత్తులు ముఖ్యంగా కూరగాయల సరఫరాలో ఆటంకాలు ఏర్పడి ధరలు పెరిగే అవకాశం ఉంటుందని నివేదిక అంచనా వేసింది. 2014 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు లభించిన డేటా ఉపయోగించి ఆహార ధరల్లో నిలకడ ఉండదని, ముఖ్యంగా ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పుల ఫలితంగా సరఫరా అస్తవ్యస్తంతో కూరగాయల ధరలు బాగా పెరిగిపోతాయని పేర్కొంది. వర్షపాతం మార్పుల కన్నా ఉష్ణోగ్రతల మార్పులే తీవ్ర ప్రభావం చూపిస్తాయి.

వాస్తవ అంచనా ప్రకారం ఒక యూనిట్ ఉష్ణోగ్రత పెరిగితే వెజిటబుల్ కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సిపిఐ) 1.3% వంతున నెలనెలా పెరిగిపోతుంది. అలాగే వర్షపాతంలో ఒక యూనిట్ పెరిగితే సిపిఐ 1.24 శాతం పెరిగిపోతుంది. 2022 నుంచి ఉష్ణోగ్రతల్లో మార్పులు కూరగాయల ధరలపై తీవ్ర ప్రభావం చూపించాయి. ఉష్ణోగ్రత విఘాతాలు పంటలు పెరిగే కీలక సమయాల్లో తీవ్ర ప్రభావం చూపిస్తాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులు అంతగా నిల్వ ఉండని ఆహార పంటలపై వ్యతిరేక ప్రభావాన్ని చూపించాయని ఈ ఏడాది ఎకనామిక్ సర్వే కూడా స్పష్టం చేసింది. తృణధాన్యాలు, పప్పుధాన్యాలకు భిన్నంగా కూరగాయల దిగుబడుల కాలం తక్కువగా ఉంటుంది.అకస్మాత్తుగా వాతావరణంలో తేడాలు కనిపిస్తే అత్యంత దుర్బల పరిస్థితిని ఎదుర్కొంటాయి. వడగాడ్పులు పెరిగితే అత్యధిక ఉష్ణోగ్రతలతో పంటలకు నీటి ఒత్తిడి పెరిగి దిగుబడులు తగ్గుతాయి. ఈలోగా అకాల వర్షాలు, వరదలు, కోతకు వచ్చే పంటలకు విపరీత నష్టాన్ని కలిగిస్తాయి. సరఫరా వ్యవస్థకు ఆటంకాలు ఎదురై పంటలకు విపరీత నష్టాలు సంభవిస్తుంటాయి. కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్‌కు సంబంధించి ఆహార ఉప పంటలలో కూరగాయల అధిక ధరలు తక్షణం ద్రవ్యోల్బణం అధికస్థాయిలో పెరిగిపోడానికి దారితీస్తుంది. ఉదాహరణకు ఎల్‌నినో సంవత్సరంగా గుర్తింపబడిన 202324 లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదై అస్థిర వర్షపాతం సంభవించింది. దాంతో దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా కూరగాయాల దిగుబడి బాగా తగ్గిపోయింది.అత్యంత అవసరాలైన టొమాటో, ఉల్లి, వెల్లుల్లి ధరల్లో అధిక ద్రవ్యోల్బణం కనిపించింది. పండ్ల దిగుబడి బాగా ఉన్నా తోటల ఉత్పత్తులపై ఈ ప్రభావం పడింది. ప్రపంచం మొత్తంమీద కూరగాయలు, పండ్ల ఉత్పత్తిలో భారత్ రెండోస్థానం వహిస్తోంది. గత కొన్నేళ్లుగా ఉద్యానవనాలు, తోటల దిగుబడులు నిదానంగా పెరుగుతున్నాయి. అయితే వాతావరణ మార్పులతో అకస్మాత్తుగా ఉత్పత్తి దెబ్బతినడం ఆందోళన కలిగిస్తోంది. ఇది చివరకు వినియోగదారులను ఆశాభంగం కలిగించడమే కాక, ముఖ్యంగా చిన్నతరహా, సామాన్య రైతుల ఆదాయం కూడా తగ్గిపోతోంది. అసమాన ప్రకృతి స్వభావం వల్లనే ధరల్లో నిలకడ లేకుండా పోతోంది. పరిస్థితులు సాధారణమైనా ధరలు తగ్గడం లేదు. విచ్ఛిన్నమైన సరఫరా గొలుసులు, పంట తర్వాత అధిక నష్టాలు, కోల్డ్ స్టోరేజి సామర్థం తగినంతగా లేకపోవడం ఈ దుర్బలత్వానికి కారణమని చెప్పవచ్చు.

అందువల్ల ఈ సమస్యల పరిష్కారానికి అధిక ఉష్ణోగ్రతలను తట్టుకునే పంట రకాలను స్వీకరించవలసి ఉంది. అలాగే అత్యధిక వేడిని, కరువును తట్టుకునే కూరగాయల రకాలను విస్తరింప చేయాలి. ఈ మేరకు అధిక దిగుబడినిచ్చే విత్తనాలపై జాతీయ మిషన్ సహకారం తీసుకోవాలి. తెగుళ్లను తట్టుకునే, వాతావరణ మార్పులను ఎదుర్కొని నిలబడగలిగే అధిక దిగుబడినిచ్చే హైబ్రిడ్ రకాల విత్తనాలపై జాతీయ మిషన్ పరిశోధనలు సాగిస్తోంది. దీనివల్ల ఆహార భద్రత లభిస్తుంది.ఈ జాతీయ మిషన్ కోసం 202526 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం రూ. 100 కోట్లు కేటాయించింది. ఈ నేపథ్యంలో ప్రతికూల పరిస్థితులను తట్టుకుని అత్యధిక దిగుబడినిచ్చే వంగడాలను రైతులు స్వీకరించడం ఎంతో అవసరం. దీంతోపాటు మార్కెట్ అనుసంధానం, రవాణా, నిల్వకు తగిన గిడ్డంగులు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్ ఇవన్నీ విస్తృతం చేయాలి. అంతర్జాతీయ స్థాయిలో సేద్యంలో ఇజ్రాయెల్, నెదర్లాండ్స్ వంటి దేశాలు అత్యంత ఆధునిక పద్ధతులను అనుసరిస్తున్నాయి.ఈ దేశాలు అనుసరిస్తున్న గ్రీన్‌హౌస్ కూరగాయల సాగును అమలు చేస్తున్నాయి. ఇటువంటి అత్యంత ఆధునిక పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి. గ్రీన్‌హౌస్ అనేది పండ్లు, కూరగాయలకు రక్షణ కల్పించే గాజు లేదా ప్లాస్టిక్‌తో కూడిన అపారదర్శక బాహ్యకవచం. ఇది మొక్కల పెరుగుదలకు దోహదం చేసే, పర్యావరణ ప్రమాదాలనైనా నియంత్రిం చే రక్షిత ప్రదేశం. క్రిమికీటకాల నుండి, తెగుళ్ల నుండి ఈ గ్రీన్ హౌస్ పద్ధతిలో రక్షణ లభిస్తుంది. అలాగే భారీ వర్షాల నుండి, పెనుగాలుల నుండి కవచంలా గ్రీన్‌హౌస్ సీలింగ్ కాపాడుతుంది. ఇటువంటి ఆధునిక విధానాల వల్ల వాతావరణ ప్రతికూలతలు తేలికవుతాయి. ఏడాది పొడుగునా నికరమైన దిగుబడులు వస్తాయి.